PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....



ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 211, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 21 - సెప్టెంబర్ - 2026, వెల రూ.5/-

## ఏపీలో 9 కొత్త రైల్వే లైన్లు.. పోర్టులకు పెరగనున్న కనెక్టివిటీ



2లో

- ఏపీలో కొత్త రైల్వే లైన్ల ఏర్పాటుకు రైల్వే శాఖ సన్నాహాలు
- పశ్చిమ, మధ్య భారతం నుంచి ఏపీ పోర్టులకు మెరుగైన కనెక్టివిటీ లక్ష్యం
- రాయలసీమ నుంచి పోర్టులకు దూరం తగ్గించేలా కీలక ప్రతిపాదనలు
- తెలంగాణ నుంచి శ్రీశైలానికి రైలు మార్గం ఏర్పాటుకు ప్లాన్
- ప్రయాణ సమయం, సరుకు రవాణా ఖర్చులు తగ్గించడమే ప్రధాన ఉద్దేశం

# విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలి

## విద్యతో సమాజంలో మార్పు తీసుకురావొచ్చు

విద్య, ప్రభుత్వ పాఠశాలలు అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టం

గతంలో బాపట్లలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు సీఎం వచ్చారు



కాకినాడ: విద్యా వ్యవస్థ రాజకీయాలకు దూరంగా ఉండాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావొచ్చని చెప్పారు. కాకినాడ జిల్లా ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలలో ప్రముఖ ప్రవచనకర్త, ఏపీ ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 'భారతీయం' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ప్రభుత్వ పాఠశాలలు అంటే సీఎం చంద్రబాబుకు చాలా ఇష్టమని, గతంలో బాపట్లలో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌కు సీఎం వచ్చారని గుర్తు చేశారు. నాడు పిల్లలకు పెట్టే భోజనమే సీఎంకు వడ్డిస్తే.. ఈ భోజనం క్వాంటిటీ సరిపోదు.. పెంచాలని చెప్పారని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఓర్పు, సహనం, నైతిక విలువలు చాలా అవసరమన్న లోకేశ్.. దేశం కోసం ఆలోచించాలని, త్యాగాలకు కూడా వెనకాడకూడదని చెప్పారు. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంపొందించే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.



2లో

## అండమాన్‌లో అల్పపీడనం.. మంగళవారం నాటికి తీవ్ర వాయుగుండం

- ఉత్తర అండమాన్ సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం
- వాయుగుండంగా బలపడి ఉత్తరాంధ్ర తీరం వైపు పయనం
- సోమవారం నుంచి కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ సూచన



2లో

## ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనానికి ముహూర్తం ఖరారు

- ఈ ఏడాది 12 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు
- సెప్టెంబర్ 25న హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం
- శ్రీ పంచముఖ సంకటహర మహా గణపతిగా దర్శనమిస్తున్న వినాయకుడు
- అనంత చతుర్దశి రోజున నిమజ్జన కార్యక్రమం

# వికసిత్ భారత్‌లో తెలంగాణ కీలకం..

## ఇక అప్పులపైనే ఆధారపడం

కీలక ప్రాజెక్టులకు నిధుల కోసం ప్రైవేటు పెట్టుబడులపై దృష్టిపెడతాం...

పెట్టుబడిదారుల నష్టభయం తగ్గించేలా ప్రభుత్వ నిధులను వ్యూహాత్మకంగా వినియోగిస్తాం

30 వేల ఎకరాల్లో నెట్--జీరో మెగాసిటీగా భారత్ ఫ్యూచర్ సిటీ



న్యూఢిల్లీ: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం కోసం మిగతా 2 లో

## సౌదీకి సాయం చేస్తే ఉక్కు పిడికిలితో బదులిస్తాం: పాక్, టర్కీకి హౌతీల హెచ్చరిక



2లో

సౌదీ అరేబియాకు సైనిక మద్దతివ్వొద్దని పాకిస్థాన్, టర్కీకి హౌతీల హెచ్చరిక

జోక్యం చేసుకుంటే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయన్న హౌతీ నేత మహ్మద్ అల్-బుఖైతీ

సౌదీ, పాక్, టర్కీ మధ్య కుదిరిన 'మక్కా రక్షణ ఒప్పందం'తో పెరిగిన ఉద్రిక్తతలు

# జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన

## వైఎస్ జగన్ వార్నింగ్‌తో దిగొచ్చిన చంద్రబాబు

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం



విజయవాడ: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జారీ చేసిన అల్టిమేటం నేపథ్యంలో కూటమి ప్రభుత్వంలో కదలిక కనిపించింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, కరువు మండలాలను ప్రకటించాలని జగన్ డిమాండ్ చేసిన మరుసటి రోజే.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై అధికారులతో సమీక్షించిన సీఎం.. అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించనున్నట్లు శనివారం స్వయంగా వెల్లడించారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు, రైతుల సమస్యలు, మిగతా 2 లో

## యెమెన్‌లో భీకర పోరు.. 24 గంటల్లో 44 మంది మృతి



2లో

- యెమెన్‌లో ప్రభుత్వ దళాలు, హౌతీల మధ్య భీకర పోరు
- తాయిజ్, లహజ్ ప్రావిన్సుల్లో కొనసాగుతున్న ఘర్షణలు
- వ్యూహాత్మక ప్రాంతాలకు బలగాలను తరలిస్తున్న ఇరు పక్షాలు



2లో

## మీ ఆస్తులు.. మా ఆస్తులపై విచారణకు సిద్ధమా?: హరీశ్‌రావు

- కాంగ్రెస్ పాలన వల్ల ఎవరికీ లాభం లేదు
- మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఇస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఎవరికైనా ఇచ్చారా?
- 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇచ్చారా?"
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క కాల్వ కూడా తవ్వలేదు
- " కాంగ్రెస్ నేతలు చేస్తున్న భూ కబ్జాపై మాట్లాడినందుకే మాపై దాడి చేశారు

# విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలి

## కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు

వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైంది



హైదరాబాద్: విద్యార్థులకు అందించే యూనిఫాం మరింత ఆకర్షణీయమైన రంగుల్లో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. డిజైన్లలో వైవిధ్యానికి ప్రయత్నించాలని చెప్పారు. విద్యార్థులకు అందించే యూనిఫాం, ఇతర సామగ్రి పంపిణీపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ పిల్లలకు ఒక జత యూనిఫాం పంపిణీ పూర్తయిందని, రెండో జత యూనిఫాంను నెలాఖరులోగా అందజేస్తామని సమావేశంలో అధికారులు తెలియజేశారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులందరికీ నోటు పుస్తకాలు పంపిణీ పూర్తయిందన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలోని విద్యార్థులందరికీ ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, స్పూన్లు, కప్పులు, కార్పెట్లు, బెడ్‌షీట్లు, టవళ్లు పంపిణీ పూర్తయిందని అధికారులు వివరించారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచిన రోజే యూనిఫాం, ఇతర సామగ్రి విద్యార్థులకు అందేలా ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు అదనంగా 10 శాతం విద్యార్థులు పాఠశాలల్లో చేరే అవకాశం ఉన్నందున, అందుకు తగినట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. ఈ ఏడాది అందించిన యూనిఫాం, ఇతర సామగ్రి నాణ్యతపై తల్లిదండ్రుల నుంచి సంతృప్తి వ్యక్తమైందని అన్నారు. సమీక్షలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి , ఎంపీ వేం నరేందర్ రెడ్డి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

### రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ సవాల్



2లో

- ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి
- కరెంటు కోతలతో రైతులు అల్లాడుతున్నారని.. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకోం
- ప్రకృతి కావాల్సినన్ని నీళ్లు ఇచ్చినా రైతులకు సాగునీరు లేదు"
- అక్రమాలు జరిగితే ప్రజలకు చూపించి యాక్షన్ తీసుకోవాలి

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**-సోమవారం ఉదయం 10 గంటల నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..**

**-రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి**



అనంతపురం, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ:మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 21వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :ఈనెల 21వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 10:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 10:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ దేను నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 10:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ దేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

## కేంద్ర గ్రంథాలయంలో "చదువు అంటే మాకిష్టం"

**ముఖ్య అతిథిగా హాజరైన కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ నేమకల్లు రంగస్వామి**



అనంత పురం సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు ఈరోజు20-09-2026 వ తేదీనఆదివారం చదువంటే మాకిష్టం కార్యక్రమము లో భాగంగా డిప్యూటీ లైబ్రరీయన్ పి. కమ్మన్న ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమం నందు శిక్షకులు రిటైర్డ్ టీచర్ పుట్లూరు శ్రీరాములు ,కళాభూషణ్ డాక్టర్ అంకె రామలింగమయ్య, పిల్లలకు నీతికథలు, తెలుగు పద్యాలు, ఆంగ్లములో గ్రామర్ భోదించారు.ఈ సందర్భంగా కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా హాజరైన ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ నేమకల్లు రంగస్వామి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువంటే మాకిష్టం కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చదువులోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్కరు పాఠ్యపుస్తకాల తో పాటు గ్రంథాలయం ను ఉపయోగించుకొని జీవితం లో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షంచారు. అదేవిధంగా నేడు జరిగిన కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రరియన్ డి. గోవిందు, ఇందిరమ్మ , ముత్యాలమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## "వెరీ కోస్ వీన్స్ ఉచిత వైద్య శిబిరం ఉపయోగించుకోండి లయన్ వనిత లైన్స్ క్లబ్ సభ్యులు పిలుపు"




తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 20 (నేటి-శుభోదయ) లయన్స్ జిల్లా 316 జి తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ వనిత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుశ్రత ఫౌండేషన్ ఎషియాన్ వాస్కులర్ హాస్పిటల్ వారి ఉచిత వెరీ కోస్ వీన్స్ వైద్య శిబిరం ని తాడేపల్లిగూడెం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వనిత లయన్స్ క్లబ్ సభ్యులు మల్లిపూడి కనకదుర్గ, కొల్లి రమావతి, ఇంద్ర వాణి కోరారు. స్థానిక కృష్ణవేణి హాస్పటల్ లో వనిత లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ లయన్ డాక్టర్ కిలపర్తి కావ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ లయన్స్ జిల్లా 316 జి గవర్నర్ లయన్ డాక్టర్ దశక సుబ్బారావు సూచనలు మేరకు రీజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు పర్యవేక్షణ లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లయన్ గొర్రెల శ్రీధర్ సహకారం తో 17 వ వార్డు లో స్థానిక విశ్వ దుర్గేశ్వరి మాత ఆలయం ప్రక్కన ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రజలు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాళ్ళు పగుళ్లు,వాచిన నరాలు. బుడిపెలు లాంటి వెరీ కోస్ వీన్స్ పెషేంట్లు పెరుగుతున్నారని వారి కోసమే వైద్య శిబిరం 22 తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు.ఉచితంగా వైద్య పరీక్షలు జరుపుతున్నారని ఉదయం మీ పేర్లు నమోదు చేసుకోవాలి అని తెలిపారు. పేరిచర్ల ఫౌండేషన్ ఫౌండర్ రిజియన్ చైర్ పర్సన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు సహకారం తో అర్బన్ హెల్త్ సెంటర్ కి జిల్లా వైస్ గవర్నర్ లయన్ ఆర్ వి యస్ సూర్యనారాయణ రాజు చేతులు మీదుగా ఫ్రిజ్ అందించారు.ఈ కార్యక్రమం లో వనిత లయన్స్ క్లబ్ టీమ్ మల్లిపూడి కనక దుర్గాదేవి, కొల్లి రామావతి,డాక్టర్ సూరపు రమాదేవి,ఇంద్ర వాణి,లక్ష్మి లలిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్త పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**-డీఎంహెచ్ఓ. కట్టా వెంకటేశ్వర్లు**

అనంత పురం సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : అనంతపురం జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న 26 ఆశా పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ప్రకటించారు. గ్రామీణ ప్రాంతంలో 24, పట్టణ ప్రాంతంలో రెండు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఈనెల 24వ తారీఖు లోగా ఆయా ఖాళీ గల పోస్టుల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. కాళీ పోస్టులు, , అర్హతల, దరఖాస్తు నమూనా వివరాలు ష్ట్రజూజ్.//ఖఱఖత్ష్మఱజూబతీఎబ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్సైటు లో పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. పట్టణ గ్రామీణ ఆరోగ్య పోషక కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు.

# చోరీల ముఠా గుట్టురట్టు!

# రూ.90 లక్షల సొత్తు స్వాధీనం..

**నాలుగు కేసులు ఛేదింపు**




చిత్తూరు, సెప్టెంబరు 20 (నేటి శుభోదయ): వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను కల్లూరు పోలీసులు పట్టుకున్నారు. ఐదుగురిని అరెస్టు చేసి రూ.90 లక్షల విలువైన 404 గ్రాముల బంగారం, 17 కిలోల వెండి, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కల్లూరులోని శ్రీకృష్ణ జ్యువెలరీస్‌లో జూలై 17న జరిగిన చోరీ కేసు దర్యాప్తులో సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, మానవ నిఘాతో నిందితులను గుర్తించారు. శనివారం పాలసముద్రం మండలం దీనబంధాపురం సమీపంలో వారిని అదుపులోకి తీసుకున్నారు.నిందితులు పాలసముద్రం మండలానికి చెందిన ఆర్. దినేష్ (25), డి. సిలంబరసన్ (19), తమిళనాడుకు చెందిన బాలయ్య చిరంజీవి (34), ఎస్.యు. జగన్ (19), ఎస్. వసంత్‌కుమార్ (19). వీరిలో దినేష్‌పై ఇప్పటికే 18 దొంగతనం కేసులు, బాలయ్య చిరంజీవిపై నాలుగు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.విచారణలో నిందితులు పాలసముద్రం, గంగాధర నెల్లూరు, తవణంపల్లె, కల్లూరుపరిధిలో నాలుగు చోరీలకు పాల్పడినట్లు వెల్లడైంది. చోరీ సొత్తులో కొంత భాగాన్ని వేలూరు, చెన్నై ప్రాంతాల్లో విక్రయించినట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ అభినందించారు.

## 77వ కేంద్ర సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 20 : నేటి శుభోదయ : కర్ణాటక రాజధాని బెంగళూరులోని డా.బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన కేంద్ర సిల్క్ బోర్డు 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జౌళి శాఖ మంత్రి శ్రీ గిరిరాజ్ సింగ్ , కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు కార్మిక ఉ ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని విస్తృతస్థాయిలో పెంచి, ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టు రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పట్టు పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.




## జగ్గంపేటలో ద్విచక్ర వాహన ప్రియుల సందడి రాయల్ ఎన్ ఫీల్డ్ రైడర్ల ఆత్మీయ భేటీకి బ్రహ్మరథం

**సేవే లక్ష్యంగా రైడర్ల ట్రస్ట్**

**విపత్తు సమయంలో అండగా ఉంటాం**

**గొల్లలగుంటలో రాయల్ ఎన్ ఫీల్డ్ శబ్దంతో మార్మోగిన రోడ్లు**



కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : ద్విచక్ర వాహనాల్లో రారాజుగా పేరుగాంచిన రాయల్ ఎన్ ఫీల్డ్ వాహన ప్రియుల ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం గొల్లలగుంటలో ఆదివారం ఉదయం ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. కాకినాడ జయలక్ష్మి రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న రైడర్ల సేవా ట్రస్ట్ కాకినాడ నుండి జగ్గంపేట వరకు ర్యాలీగా తరలివచ్చింది. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు నరసింహరాజు మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నరసింహ రాజు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలిచేందుకే ఈ ట్రస్ట్ ను స్థాపించామని తెలిపారు. రాయల్ ఎన్ ఫీల్డ్ అంటే ఒక వాహనం కాదు, ఒక బంధం, ఒక ప్రత్యేక శైలి అని అన్నారు. గతంలో రాయల్ ఎన్ ఫీల్డ్ రైడర్ గా తనకు మంచి గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.రాయల్ ఎన్ ఫీల్డ్ వాహనాన్ని ఇష్టంతో నడిపే ప్రతి ఒక్కరూ ఈ ట్రస్ట్ లో సభ్యునిగా చేరవచ్చని ఆహ్వానించారు. జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో పాల్గొన్న రైడర్లందరూ క్రమశిక్షణతో, హెల్మెట్ ధరించి ర్యాలీ చేయడం విశేషంగా ఆకట్టుకుంది.

## మధురపూడి ఎయిర్‌పోర్ట్‌లో మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన జ్యోతుల నవీన్

**కాకినాడలో 'భారతీయం' కార్యక్రమానికి చీఫ్ గెస్ట్‌గా లోకేష్**

**- కూటమి విజయమే లక్ష్యంగా వ్యూహం**



కాకినాడ జిల్లా జగ్గంపేట, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : కాకినాడలో ప్రభుత్వ నైతిక విలువల సలహాదారు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న 'భారతీయం' కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ఆదివారం విచ్చేస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం ఉదయం రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న నారా లోకేష్‌కు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి సంస్థ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది.విమానాశ్రయంలో జరిగిన భేటీలో జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై లోకేష్, నవీన్ చర్చించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి సమన్వయ కమిటీ పనితీరు, బూత్ స్థాయి బలోపేతంపై లోకేష్ ఆరా తీశారు.జిల్లాలో కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు నాయకులు, కార్యకర్తలంతా సమన్వయంతో దూకుడుగా ముందుకు సాగాలని, గెలుపే లక్ష్యంగా కసరత్తు చేయాలని ఈ సందర్భంగా నారా లోకేష్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అనంతరం నారా లోకేష్ ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం నుండి రోడ్డు మార్గంలో కాకినాడ రూరల్ తిమ్మాపురం ఆకుండి లక్ష్మీ స్మారక గోశాలకు లోకేష్ చేరుకుంటారు- కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలో 9.50 నుండి 10.20 గంటల వరకు 'భారతీయం' కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దేశభక్తి, నైతిక విలువలపై ప్రసంగిస్తారు.

## పెంచిన నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు తగ్గించాలి.

**కర్నాకుల డిమాండ్**

కాకినాడ జిల్లా, జగ్గంపేట సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: ప్రజలకు పెనుబారంగా మారిన నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు పెంచుకుంటూ పోతున్నారని కర్నాకుల అన్నారు.ఒకపక్క పంటలు పండక ప్రజల పరిస్థితి అయోమయంలో పడిపోయిందని, ఇప్పుడు నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ఇంకా పెనుబారం పెంచారని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉచిత పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం ఓటమిపాలు అవ్వక తప్పదని ఆయన హెచ్చరించారు. తక్షణమే పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల ధరలు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్, ఏ పి రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కే. రామలింగేశ్వరరావు, రంగవల్లి నగర్ నాయకులు డాన్ శ్రీను, జాను, కే. మంగయ్యమ్మ, దేవి, సూరిబాబు,లక్ష్మి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో పలువురిని పరామర్శించిన జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటి బాబు



కాకినాడ జిల్లా: జగ్గంపేట సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: జగ్గంపేట మండలం స్థానిక జగ్గంపేట గ్రామంలో వివిధ అనారోగ్య, యాక్సిడెంట్, తదితర కారణాలతో హాస్పిటల్లో చేరి ఇంటి వద్ద విశ్రాంతి, తీసుకుంటున్న వారిని పరామర్శించిన జగ్గంపేట మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ మెంబర్ జ్యోతుల చంటిబాబు, ఈ సందర్భంగా వ్యక్తులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, త్వరగా వారి ఇబ్బందునుండి కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఇందులో భాగంగా ప్రముఖ పాస్టర్ ఐ సుదర్శన్ రావు తల్లి గారు అయినటువంటి ఐ దీనరత్నం గారు గత వారం రోజుల క్రితం రెండు కాళ్లకు ఆపరేషన్ చేయించుకుని ఇంటికాడ విశ్రాంతి పొందుతున్న సమయంలో ఆ విషయం తెలుసుకొని వారిని పరామర్శించారు. వానసెట్టి తాతాజీ గారి తండ్రి ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్లో చేరి ఇంటి వద్ద విశ్రాంతి పొందడంతో వారిని పరామర్శించి ఒక క్షమాలు అడిగి తెలుసుకున్నారు.. మరియు కాపవరపు శ్రీను కాళ్లకు ఫ్రాక్చర్ కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారని తెలుసుకొని పరామర్శించడం జరిగింది. కింతాడ కృష్ణ యాక్సిడెంట్ జరిగి జగ్గంపేట ప్రసాద్ గారి హాస్పటల్లో చికిత్స చేయించుకోవడం జరుగుతుంది ఆ విషయం తెలుసుకున్న జగ్గంపేట మాజీ శాసనసభ్యులు హాస్పిటల్ వద్ద పరామర్శించడం జరిగింది..ఈ కార్యక్రమంలో జగ్గంపేట మాజీ ఉప సర్పంచ్ బండారు రాజా, పెద్దకాపు, సత్యనారాయణ, సతీష్, ఆర్ శ్రీను, చిన్న రాజా, కాసు,తదితర నాయకులు పాల్గొన్నారు..

# దాసరిని వరించిన విజయం

**కృష్ణా పాలసమితి (విజయ డైరీ) చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే బాలవర్ధనరావు**



విజయవాడ, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: కృష్ణా పాలసమితి విజయ డైరీ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు ఎన్నికయ్యారు. కొద్ది రోజుల కిందట చలసాని ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం.. ఎన్నికను ప్రభుత్వం స్వాగతించకపోవ డంతో పాటు అనారోగ్య కారణాలతో ఆయన రాజీ నామా చేయడం వంటి అనేక నాటకీయ పరిణా మాలు చోటుచేసుకున్నాయి. అధిష్ఠానం ఆదేశాలతో శనివారం చైర్మన న్ను ఎన్నుకున్నారు. మంగళవారం ఆయన ప్రమాణ స్వీకారం చేయనున్నారు.గత నెల 7న చలసాని రాజీ నామా చేయడంతో, కొత్త ఛైర్మెన్ గా ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పలువురి పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. చివరికి దాసరికే అవ కాశం దొరికింది. ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర చర్చించి ఛైర్మెన్ గా దాసరి పేరుని ఖరారు చేశారు. దాసరి ఎంపికలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక ట్రావు కీలకంగా వ్యవహరించారు. 2014లో గన్నవరం సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి స్థానంలో తెదేపా నుంచి వల్లభనేని వంశీకి సీటు కేటాయించాలనకున్నారు. ఆ లోటు భర్తీ చేసేందుకు అప్పట్లో దాసరికి ఛైర్మన్ పదవి ఇవ్వాలనుకున్నారు. కానీ అప్పట్లో ఛైర్మ న్ గా ఉన్న మండవ జానకిరామయ్యను రాజీనామా చేయించేందుకు జిల్లా ప్రజాప్ర తినిధులు ప్రయత్నించినా ససేమిరా అన్నారు. దీంతో దాసరికి చుక్కెదురైంది. 2019లో అనారోగ్య కారణాలతో...మండవ రాజీనామా చేయడం, వంశీతో పొగసక దాసరి వైకాపాకు మద్దతు ప్రకటించడంతో అనూహ్యంగా చలసాని ఆంజనే యులు ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. తాజాగా చలసాని రాజీనామాతో దాసరికి ఇన్నేళ్ల నిరీక్షణ తర్వాత అవకాశం వచ్చింది.

## ఏడో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు

**-శ్రీ నాట్య గణపతి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు**



గుడివాడ, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు ఏడో రోజుకు చేరుకున్నాయి. శ్రీ నాట్య గణపతి అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజలు చేశారు.ఉత్సవాల ఎనిమిదో రోజు సోమవారం శ్రీ లక్ష్మీ గణపతి అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు.22వ తేదీ మంగళవారం ఆలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు చేస్తున్నట్లు రాజేష్, వాసు తెలిపారు.ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, వికుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి, దేవస్థాన సిబ్బంది నారాయణ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఘర్షణ..గుడివాడలో వ్యక్తి దారుణ హత్య



గుడివాడ, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ: గుడివాడలో అర్ధరాత్రి దారుణ హత్య చోటుచేసుకుంది. మద్యం మత్తులో జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి మృతి చెందాడు. గుడివాడ శోభన కాంప్లెక్స్ వద్ద ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకోగా, ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో గుడివాడ గుడ్‌మెన్‌పేటకు చెందిన వేసపోగు నాగరాజు (40) మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వద్ద నాగరాజు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు.హత్యకు పాల్పడిన వ్యక్తిని కొమరగుండ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. ఘటన అనంతరం నిందితుడు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై గుడివాడ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీఐ హనీష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## వినాయకునికి నైవేద్యం సమర్పించిన భక్తులు



ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 58 డివిజన్ వినాయకుని సన్నిధిలో వైభవంగా మహా నైవేద్యాన్ని ఆదివారం భక్తులు విద్యానగర్, రోడ్ నంబర్ 5 అండ్ 6 లో గల శ్రీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా శ్రీ వినాయకునికి మహా నైవేద్యం సమర్పించారు. వివిధ రకాల సంప్రదాయ వంటకాలతో సిద్ధం చేసిన మహా నైవేద్యాన్ని భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, యువతతో పాటు భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి, సంప్రదాయం, ఐక్యతతో సాగుతున్న శ్రీ వినాయక ఉత్సవాల్లో ఈ మహా నైవేద్య కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న పాలెపు విజయ వెంకటరమణ



ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ అన్నప్రసాద వితరణ లో పాల్గొని విచ్చేసిన భక్తులకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరంలుగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని మీ అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మీ కావాల్సిన సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ మృతి పట్ల హరివిల్లు అపార్ట్మెంట్ నివాసితులు సంతాపం



**– ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటు**

**: హరివిల్లు అపార్ట్మెంట్ ఫ్యామిలీ మెంబర్స్**

ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: ప్రముఖ న్యూరో సర్జన్, ఖమ్మంలోని మమత లో మెడికల్ కాలేజీలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కాసకుర్తి జగదీష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల హరివిల్లు అపార్ట్మెంట్ నివాసితులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. దసూర్యాపేట జిల్లా పిల్లలమర్రి సమీపంలోని ఖమ్మం, హైదరాబాద్ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో డాక్టర్ జగదీష్ ప్రయాణిస్తున్న కారు డివైడర్‌ను ఢీకొనడంతో మంటలు చెలరేగి ఆయన మృతి చెందాడు. డాక్టర్ జగదీష్ ఆకస్మిక మృతి వైద్య రంగానికి, ఆయనను అభిమానించే రోగులకు, సహచర వైద్యులకు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు తీరని లోటని ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడిన ఒక ప్రముఖ వైద్యుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. డాక్టర్ జగదీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. అపార్ట్మెంట్ లోని వారితో ఆయన కలిసిమెలిసి ఉండేవారని, ఆయన ఆకస్మికంగా తమ మధ్య లేకపోవడం అనే విషయాన్ని తలుచుకుంటే నమ్మబుద్ధి కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఏ దేశమేగినా, ఎక్కడ స్థిరపడినా తెలుగు భాషా సంస్కృతులను, మూలాలను మారవొద్దు

**–టి. డి. పి. జాతీయ ఉపాధ్యక్షుడు,**

**ఎన్. టి. ఆర్. లిటరేచర్ కమిటీ చైర్మన్ టి. డి. జనార్దన్**




జర్మనీ, విజయవాడ, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : ఏ దేశమేగినా ఎక్కడ స్థిరపడినా తెలుగు భాషా సంస్కృతులను, మూలాలను మరవద్దు. జర్మనీ రాజధాని బెర్లిన్ లో జరిగిన తెలుగు సంఘం వేడుకల్లో టీ.డీ జనార్ధన్ తెలుగు దేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, చైర్మన్, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ తెలుగువారు ఏ దేశానికి వెళ్లినా ఎంతటి ఉన్నత పదవులలో ఉన్నా మాతృదేశాన్ని, మాతృభాషను మూలాలను మర్చిపోకుండా మాతృభాష సంస్కృతుల పరిరక్షణకు కృషి చేయాలని, వీటిని ఓ వారసత్వ సంపదగా తమ పిల్లలకు అందించాలని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి. డి జనార్ధన్ జర్మనీ రాజధాని బెర్లిన్ లో జరిగిన తెలుగు సంఘం వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని పిలుపునిచ్చారు. జర్మనీలో వివిధ నగరాలలో ఇప్పటివరకు ఉన్న తెలుగు సంఘాలు మొట్టమొదటిసారిగా ఒకే గొడుగు క్రిందకు వచ్చి "జర్మనీ తెలుగు సంఘం" గా ఏర్పడి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ టి. డి జనార్ధన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇన్నేళ్ల తర్వాత జర్మనీలోని తెలుగు సంఘాలన్నీ కలిసి ఉమ్మడిగా ఓ సంఘశీగా ఏర్పడి భాషా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం అందులోనూ తను ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని టి. డి జనార్ధన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన కీలకోపన్యాసం చేశారు. ఉద్యోగం, ఉపాధి నిమిత్తం పుట్టిన ప్రాంతం నుంచి వేల కిలోమీటర్ల దూరం వచ్చిన ఇక్కడి తెలుగువారు ఉన్నత స్థానాల్లో స్థిరపడి మెరుగైన జీవన ప్రమాణాలతో సంతోషంగా జీవిస్తూ ఉండటం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో జర్మనీ ఓ అగ్ర దేశంగా నిలబడటం వెనుక ఇక్కడి ప్రజల శ్రమ నిజాయితీ దూరదృష్టి ఉన్నాయని, రెండవ ప్రపంచ యుద్ధంలో దెబ్బతిని ఐదు దశాబ్దాల వ్యవధిలో తిరిగి అగ్రస్థానానికి చేరుకోవడం గొప్ప విషయమని,అందరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇక్కడి స్థానికప్రజలతో,వారి సంస్కృతితో మమేకమవుతూనే తెలుగువారు తమ మూలాలను, మహొన్నతమైఅన తమ భాషా సంస్కృతులను సంరక్షించుకొంటూ ,వాటిని వారసత్వ సంపదగా తమ పిల్లలకు అందించాలని కోరారు. తెలుగువారి చరిత్ర ఎంతో గొప్పదని శాతవాహనులు వారు, కాకతీయులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి చక్రవర్తుల పరిపాలనలో తెలుగు వారి కీర్తి దశ దిశల వ్యాపించిందని దేశభాషలందు తెలుగు లెస్సగా కీర్తింపబడిందని గుర్తు చేశారు. దేశస్వాతంత్రం అనంతరం, రాష్ట్ర అవతరణ తరువాతరాష్ట్రములో ఎన్టీ రామారావు పాలనలో తెలుగు భాషకు, సంస్కృతులకు పట్టం కట్టారని,అందులో భాగంగానే తెలుగు విశ్వవిద్యాలయశీ ఏర్పాటుతోపాటు ఇంకా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. తెలుగువారు తమ చరిత్రను తెలుసుకోవాలని, చరిత్రను మననం చేసుకుంటూనే ఉండాలి, చెబుతూనే ఉండాలి అని అన్నారు. జర్మనీ, భారత్ లా మధ్య బలమైన సాంస్కృతిక బంధం ఉందని ,ఆర్యులు జర్మనీ నుంచి భారత్ కు వచ్చారన్న వాదన ఉందని, సంస్కృతానికి జర్మనీ భాషకు మధ్య కొంత సారుప్యత ఉందని, మ్యాక్స్ ముల్లర్ వంటి భాషా తత్వవేత్త భారత్ తాత్విక విధానం పట్ల ఆకర్షితులై అనేక గ్రంథాలు రాసిన విషయాన్ని గుర్తు చేశారు. జర్మనీలో దాదాపు మూడు లక్షల మంది భారతీయులు స్థిరపడినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయని, అందులో 15 వేల మంది జర్మనీ పౌరసత్వం స్వీకరించారని ముఖ్యంగా ఇక్కడి ఫార్మా ,ఆటోమొబైల్, ఐటి పరిశ్రమలలో ఉద్యోగాలు చేస్తూ భారతీయులు తమ ప్రత్యేకతను చాటుకోవటం గర్వకారణం అని అన్నారు. తెలుగు వారు ఎక్కడున్నా అందర్నీ భాష కలుపుతుందని, ఆంధ్ర తెలంగాణ గా రెండు రాష్ట్రాలు ఏర్పడినప్పటికీ తెలుగుఇరు భాష ప్రాంతాల్ని, ప్రజల్ని కలిసి ఉంచిందని టీడీ జనార్ధన్ పేర్కొన్నారు. ఇక్కడున్న తెలుగు కుటుంబాలవారు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే తమ భాషా సంస్కృతులను నేర్పించి తద్వారా తెలుగు ఔన్నత్యాన్ని నిలబెట్టాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాలలో ఆటలు నాట్యాలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం వల్ల వారి భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడం సాధ్యపడుతుందన్నారు. ఎన్ని భాషలు నేర్చినా మాతృభాషను మర్చిపోవద్దని జపాన్ జర్మనీ దేశాలలో మాతృభాషకి ప్రాధాన్యం ఇవ్వటం తన దృష్టికి వచ్చిందని, మాతృభాషలో చదువుకోవటం వల్ల అవకాశాలు తగ్గవని ఈ రెండు దేశాలు రుజువు చేస్తున్నాయనిటి. డి జనార్ధన్ పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని కార్యక్రమ నిర్వాహకులు ఎంతో బాగా నిర్వహించటం అభినందనీయమని టీ డి జనార్ధన్ అన్నారు.

## లంబోదరునికి ప్రత్యేక పూజలు

**– పూజల్లో పాల్గొన్న ఆర్ జె సి కృష్ణ, నామవరపు ఈశ్వర్**



ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: స్థానిక జహీర్ పుర ఎస్సీ కాలనీలోని రేషన్ షాపు వద్ద లంబోదర యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఎస్బిఐటి, ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువ నాయకులు నామవరపు ఈశ్వర్, నామవరపు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమానికి ఆర్ జె సి కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గణనాథుడికి ధూప దీప నైవేద్యాలతో, హారతులతో పూజలు చేశారు. అనంతరం సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించి మహిళా భక్తులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆర్ జె సి కృష్ణ మాట్లాడుతూ గణేష్ వేడుకలు ప్రజల్లో ఐకమత్యాన్ని , సహకార గుణాన్ని పెంపొందిస్తున్నాయ ని తెలిపారు. నామవరపు ఈశ్వర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల స్ఫూర్తితో యువత సమైక్యతతో ఉండి తమ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు నామవరపు సతీష్, పి నాగరాజు, పోటు శరత్, బత్తుల మురళి, కనకం వీరభద్రం, మాటేటి కిరణ్, రాఘవరపు ప్రసాద్, సత్యనారాయణ, వడ్లమూడి రవి, మానుకొండ చంద్రకాంత్, భరత్, సంపత్, గాదె రవి, ముతేష్, అనిల్ , ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో జర్నలిస్ట్ బత్తుల రామకృష్ణన అరెస్ట్




మచిలీపట్నం, సెప్టెంబర్ 20 నేటి శుభోదయ : వాస్తవ ఘటనను వక్రీకరించి అవాస్తవ వార్తను ప్రచురించారనే ఆరోపణలపై జర్నలిస్ట్ బత్తుల రామకృష్ణను మచిలీపట్నం పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వాపరాలను మచిలీపట్నం డీఎస్పీ ఆకుల శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌లో పనిచేస్తున్న శ్యామ్‌కుమార్‌పై ఈ నెల 15న గంజాయి బ్యాచ్ దాడి చేసి, అతనితో వికృత చేష్టలు చేయించిందంటూ రామకృష్ణ వార్త ప్రచురించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో ఈ ఘటనపై విచారణ చేపట్టగా పలు విషయాలు వెలుగులోకి వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. విచారణలో శ్యామ్‌కుమార్‌కు అప్పుడప్పుడు చీర కట్టుకుని తిరిగే అలవాటు ఉందని తేలిందని పోలీసులు పేర్కొన్నారు. ఈ నెల 15న రైల్వే యార్డ్ వద్ద శ్యామ్‌కుమార్ చీర కట్టుకుని ఉండగా, అక్కడ కొంతమంది యువకులు పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ సమయంలో శ్యామ్‌కుమార్‌ను కొంతమంది యువకులు చేతులతో కొట్టినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని శ్యామ్‌కుమార్ జర్నలిస్ట్ రామకృష్ణకు చెప్పిన అనంతరం, రామకృష్ణ ఫోన్‌లో అతనికి కొన్ని సూచనలు చేసినట్లు పోలీసులు తెలిపారు. తనకు చీర కట్టించి గంజాయి బ్యాచ్ దాడి చేసినట్లు పోలీసులకు చెప్పాలని రామకృష్ణ ప్రోత్సహించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. అనంతరం 'మచిలీపట్నంలో దారుణం' అనే శీర్షికతో వార్త ప్రచురించినట్లు తెలిపారు. వార్తా కథనంపై విచారణ చేపట్టగా శ్యామ్‌కుమార్, రామకృష్ణ మధ్య జరిగిన ఆడియో సంభాషణలు బయటపడ్డాయని డీఎస్పీ వెల్లడించారు. పక్కా పథకం ప్రకారం వాస్తవ ఘటనను వక్రీకరించి అవాస్తవాలను ప్రచారం చేశారనే ఆరోపణలపై రామకృష్ణపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఆకుల శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## యువత పెడ మార్గం పట్టకుండా భక్తి శ్రద్ధలతో ఉండటం చాలా మంచిది : దండి సురేష్



ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: యువత పెడ మార్గం పట్టకుండా భక్తి శ్రద్ధలతో పదిమందిని ఉపయోగపడే విధంగా అన్నదానాలు చేస్తూ ప్రజలను ఆగట్టు కోవటం ఆ ప్రాంతంలో ఐక్యతకు ఉపయోగ పడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఆదివారం స్థానిక నరసింహస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో అన్నదానానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు భక్తి శ్రద్ధలు ఎవరిని హాని చేయకుండా అన్ని కులాల మతాలకు గౌరవం ఇస్తూ అన్ని మతాలను సమానంగా చూడటమే నిజమైన భక్తి అని భక్తిని ఈరోజు మతం మత్తులో నుంచి యువతను పెడ మార్గామ్ పాటిస్తున్నారు అని యువత మేల్కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శివకృష్ణ, డాక్టర్ కూరపాటి ప్రదీప్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు యానాల సాంబశివ రెడ్డి, సతీష్ రెడ్డి, యాకయ్య, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు దుర్గానాథ్, రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు : జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: నేడు (సోమవారం) ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య పరిపాలనా కారణాల రీత్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల, డివిజన్ల స్థాయిలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా సోమవారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించ బడుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దానవాయిగూడెం పార్క్ ఏరియాలో ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ

**– వేలాది మంది భక్తులకు అన్న ప్రసాదం కు సహకరించిన జి.పీ. రెడ్డి సంస్థల అధినేత రేపాల ప్రభాకర్ రెడ్డి**



ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: దానవాయిగూడెం పార్క్ ఏరియాలోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ ఆలయం వద్ద గణేష్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, గణేష్ మండపం వద్ద ఆదివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి జి.పీ. రెడ్డి సంస్థల అధినేత రేపాల ప్రభాకర్ రెడ్డి సహకారం అందించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించి కార్యక్రమంలో పాల్గొన్నారు. దానవాయిగూడెం పార్క్ ఏరియా ప్రజలు, భక్తులు సకుటుంబ సపరివార సమేతంగా హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రేపాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మిక భావన మరింత పెంపొందుతుందని తెలిపారు. అన్నదానం మహాదానమని, భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని అందించే అవకాశం కలగడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గణేష్ నగర్ యూత్ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో దానవాయిగూడెం పార్క్ ఏరియాలో సందడి నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గణేష్ నగర్ యూత్ సభ్యులను స్థానికులు అభినందించారు.

## ప్రభుత్వం తక్షణమే కరువు ప్రకటన చేయాలి

**– కరువు సహాయక చర్యలు చేపట్టాలి**

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్**




ఏలూరు, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ :: జిల్లాలో పలు మండలాల్లో కరువు పరిస్థితులు తీవ్రంగా కమ్ముకున్నాయని,ఎల్ నినో కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులను రైతాంగం ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణమే కరువు ప్రకటన చేయాలని, పరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏలూరులోని అన్నే భవనంలో జిల్లా కరువు పరిస్థితులపై వారు మాట్లాడారు. లోటు వర్షపాతం వలన జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని,బోర్లలో నీళ్లు లేక ఉద్యాన పంటలకు నీరు అందే పరిస్థితి లేదన్నారు. చెరువులు చుక్క నీరు లేక వేలాది ఎకరాలలో విత్తనాలు కూడా వేయలేదన్నారు. జిల్లాలలో వర్షాభావం వల్ల పశువులు, గొర్రెలు, మేకలకు మేత, నీళ్ల సమస్య ముందుకు వచ్చిందన్నారు. పాల రైతులు, పశు పోషకులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పశువులకు పశుగ్రాసం కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పశుపోషణకు బ్యాంకుల నుండి 90% సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలన్నారు వర్షాలు లేక, వ్యవసాయ పనులు లేక మరియు మార్కెట్ లో పెరిగిన నిత్యావసరాల ధరలు పెరిగి భూమిలేని వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని,కరువు కాలంలో నిబంధనలు సడలించి ఉపాధి పనులు కల్పించి ఆదుకోవలసిన ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరిస్తూ ఉపాధి పనులు చూపడం లేదన్నారు. నిబంధనలు సడలించి అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని కోరారు. కరువు పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కరువుగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని, రైతులకు రూ. 2 లక్షల వరకు రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు ఇవ్వాలని, అసలు పంటలే వేయని రైతులకు ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, పంటలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, కౌలు రైతులు చెల్లించిన ముందస్తు కౌలు తిరిగి ఇప్పించాలని, అన్ని పంటలకు ఉచిత బీమా అమలు చేయాలని, రైతులు చెల్లించిన బీమా ప్రీమియం ప్రభుత్వం రైతులకు రీయంబర్స్ చేయాలని కోరారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తులను అలరించిన 'కూచిపూడి నృత్య ప్రదర్శన'




విజయవాడ, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ధర్మపథం" కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన రూపజ్యోతి కళా బృందం సాయంత్రం 6:30 గంటల నుండి ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య రూపకాలు, ముద్రలు, భావయుక్తమైన అభినయాలు అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తజనాన్ని మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో కళాకారులు ప్రదర్శించిన పలు దివ్య స్తోత్రాలు, కీర్తనల నృత్య అంశాలు విశేష ప్రశంసలు పొందాయి. ప్రదర్శన అనంతరం కళాబృందాన్ని ఆలయ అధికారులు ఘనంగా అభినందించారు. ఆలయ మర్యాదల ప్రకారం శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ ఈవో వికె శినానాయక్



విజయవాడ, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ):-దసరా ఉత్సవాల సందర్భంగా హోల్డింగ్ పాయింట్లు, కేశ ఖండన శాల ఏర్పాటు చేసే ఇరిగేషన్ స్థలం, భక్తులు వేచి ఉండే టీటిడీ స్థలం, క్యూ లైన్లను దేవస్థానం ఈవో వికె శినా నాయక్ ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి ఆదివారం పరిశీలన చేశారు. గత సంవత్సరం కంటే భక్తుల సంఖ్య పెరిగే సూచనలు ఉండటంతో దానికి తగ్గట్టుగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వివిధ చర్యలను చేపట్టిందని ఈవో శినానాయక్ తెలిపారు.

# ఐలయ్య కు అక్షర కిరిటీ బిరుదు



ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: ఖమ్మం కు చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు కవి రచయిత పంజాల ఐలయ్య కు అక్షర కిరిటీ బిరుదు లభించింది.176 వ జాతీయ ద్వి శతాధిక కవి సమ్మేళనం శ్రీ శ్రీ కళావేదిక భద్రాద్రి కవితా పండుగ డా . పాల్ రాజ్ ఇంజనీర్ కాలేజీ లో ఆదివారం జరిగింది భద్రాచలం లో 200 మంది రచయితలు కవులు పాల్గొన్న సభ లో ముఖ్య అతిథిగా ఐటీడీఏ పీవో.బి.రాహుల్ , తాళ్లూరి పంచాక్షరయ్య, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణ్, పార్థసారథి వరలక్ష్మి, శ్రీనివాసాచార్యులు చేతులు మీదుగా అక్షర కిరీటి బిరుదు అందుకున్నారు. ఈ సందర్భంగా జ్ఞాపిక ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు ఐలయ్యకు అక్షర కిరీటి బిరుదు లభించడంతో ఖమ్మం సాహిత్యకారులు అభినందించారు

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో రూ.87 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**– లబ్ధిదారులకు అందజేసిన పార్లమెంట్ సభ్యులు రామసహాయం**




ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఖమ్మంలోని ఘట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను పంపిణీ చేశారు. తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 220మందికి రూ.87 లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మద్దినేని స్వర్ణకుమారి, పువ్వాళ్ల దుర్గాప్రసాద్, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జగదీష్ మరణం మమతా విద్యా సంస్థలకు,వారి కుటుంబానికి తీరని లోటు

**: మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ జగదీష్ అకాల మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు.డాక్టర్ జగదీష్ మరణం పర్సనల్‌గా తనకు,మమతా వైద్య విద్యా సంస్థలకు, ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. 2012వ సంవత్సరంలో మమత నందు చేరి అతి తక్కువ కాలంలోనే ఇక్కడి సిబ్బందికి, విద్యార్థులకు, రోగులకు, ప్రజలందరికీ ఆయన ఎంతో ఆప్తుడిగా మారారని గుర్తు చేసుకున్నారు. రోగుల పట్ల ఆయనకున్న ఆర్తి, వైద్యం పట్ల ఉన్న అంకిత భావం, కమిట్‌మెంట్ ప్రశంసనీయమని కొనియాడారు. మమతా ఆసుపత్రిలో న్యూరోసర్జరీ విభాగాన్ని బలోపేతం చేయడంలోనూ,ఉచితంగా పేదలకు వైద్యసేవలు అందించడంలోనూ ఆయన పాత్ర మరవలేనిదని అన్నారు. అలాగే ఖమ్మంలో ఐఎంఏ సెక్రటరీగా, ప్రెసిడెంట్‌గా వైద్య రంగానికి అందించిన సేవలను ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని తెలిపారు.జగదీష్ తనకు తమ్ముడి లాంటివాడని, ఏ చిన్న గుర్తింపు లభించినా ఎంతో సంతోషంగా వచ్చి నన్ను కలిసి పంచుకునేవాడని, తన చివరి శ్వాస వరకు మమతలోనే ఉంటానని చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నిన్నటి వరకు ఎంతో సరదాగా గడిపిన జగదీష్ ఈరోజు మన మధ్య లేకపోవడం జీర్ణించుకోలేకపోతున్నామని, చిన్న వయస్సులోనే ఆయన దేవుడి వద్దకు వెళ్ళిపోవడం బాధాకరమని అన్నారు.ఒంగోలు నుండి వచ్చిన ఆయన భార్య పిల్లలకు, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థించారు.

# ఏపీ జెన్కోలో జంతర్ మంతర్

**– లక్షల విలువైన కాపర్ పైప్ చోరీ**

**– దొంగతనాలకు రహదారి**

**చెక్ పోస్ట్ తీసివేయడంతో మితిమీరిన దొంగలు**

**– జెన్కో అధికారుల అసమర్థతకు అద్దం పడుతున్న ఆగడాలు**



చింతూరు, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు మండలం ఏపీ జెన్కో మోతుగూడెం పంచాయతీ పరిధిలోని పొల్లూరు జల విద్యుత్ కేంద్రంలో లక్షల విలువైన కాపర్ వైరు చోరీకి గురి అయింది. దీనిపై పోల్లూరు జెన్కో అధికారులు ఎస్ ఈ బాల కృష్ణను వివరణ కోరగా చోరీ జరిగిన విషయం వాస్తవమేనని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంకా ఎఫ్ఐఆర్ చేయలేదని నిందితులు దొంగతనం చేసినట్లు అంగీకరించడం కూడా జరిగిందని వివరించారు. కోట్ల రూపాయల విలువైన జెన్కో యంత్ర సామాగ్రి మోతుగూడెం జెన్కో ప్రాంతంలో ఉన్న కానీ సెక్యూరిటీ వ్యవస్థ ను అధికారులు సక్రమంగా నిర్వహించేలా ఆజామాయిషి చేయకపోవడంతో దొంగతనానికి దారి తీసింది. అంతేకాకుండా గతంలో 250 సిమెంట్ బస్తాలు కూడా చోరీకి గురి అయినాయని వాటిని రికవరీ చేశామని ఎస్ ఈ బాలకృష్ణ వారి మాటల్లో తెలిపారు. 560 కోట్ల రూపాయల



వ్యయంతో రెండు యూనిట్లు నూతనంగా చేపట్టడంతో జెన్కోలో దొంగతనాలు అడ్డు అదుపు లేకుండా జరుగుతున్నాయి. గత 20 సంవత్సరాలుగా జెన్కో సంబంధించిన సామాగ్రి పోల్లూరు వద్ద స్టాక్ ఏర్పాటు చేసిన ప్రవేశం నుండి కూడా సామాగ్రి మాయమైంది. కోట్ల రూపాయలు విలువచేసే యంత్ర సామాగ్రి చోరీకి గురి అవుతున్న కానీ సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయం. పక్కనే ఆనుకొని ఉన్న ఒరిస్సా రాష్ట్రానికి కాపర్ పైప్ తరలించి దొంగలు విక్రయించినట్లు స్థానికులు



తెలపడం జరిగింది. నిందితులు అంగీకరించినా కానీ ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. జెన్కో చెక్పోస్ట్ తీసివేసిన అప్పటినుండి దొంగతనాల జోరు విచ్చలవిడిగా కొనసాగుతోంది. తనిఖీలు చేయడం నిలిపివేయడంతో భారీ స్థాయిలో విద్యుత్ యంత్ర పరికరాలు దొంగల పాలవుతున్నాయి. ఇదిలా ఉండగా విద్యుత్ వైర్లు కూడా ఒరిస్సా రాష్ట్రానికి గుట్టుచప్పుడు కాకుండా పడవల ద్వారా దాటవేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా కానీ ఉన్నతా స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు అర్థం కాని ప్రశ్న. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జరుగుతున్న వరుస చోరీలపై విచారణ జరిపి చోరీకి గురైన సామాగ్రిని రికవరీ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# మాలజాతి ముద్దుబిడ్డకు కన్నీటి వీడ్కోలు

**– అభినవ అంబేద్కర్‌గా కీర్తి గడించిన ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీశ్ మృతి**

**– రోడ్డు ప్రమాదంలో దుర్మరణం, యావత్ ఖమ్మం జిల్లా దిగ్భ్రాంతి**

**– వేలాది ప్రాణాలకు భరోసానిచ్చిన వైద్యుడి ఆకస్మిక మృతి, కన్నీరుమున్నీరవుతున్న మాలజాతి**



ఖమ్మం, తిరుమలాయపాలెం సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: మాలజాతి ముద్దుబిడ్డ వైద్యరంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీశ్ ఇక లేరు. రోడ్డు ప్రమాదంలో ఆయన దుర్మరణం చెందడంతో యావత్ ఖమ్మం జిల్లా తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఆయన మృతివార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అభిమానులతో పాటు మాలజాతి కన్నీరుమున్నీరవుతోంది. మమతా హాస్పిటల్‌లో న్యూరో సర్జన్ హెచ్ఓడీగా సేవలందించిన డాక్టర్ జగదీశ్ ఎన్నో క్లిష్టమైన న్యూరో శస్త్రచికిత్సలు నిర్వహించి అనేక మంది ప్రాణాలను కాపాడిన వైద్యుడిగా పేరు సంపాదించుకున్నారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చిన రోగులకు వైద్యం అందిస్తూ వారి కుటుంబాల్లో ఆశలు నింపిన వైద్యుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సేవగా భావించిన డాక్టర్ జగదీశ్ సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచారని ఆయనను పరిచయం ఉన్నవారు గుర్తు చేసుకుంటున్నారు. తన ప్రతిభతో వైద్యరంగంలో ఎదగడంతో పాటు సామాజికంగా కూడా ప్రత్యేక ముద్ర వేసుకున్న ఆయనను పలువురు అభినవ అంబేద్కర్' గా కీర్తించేవారు.

**– ఒక్క ప్రమాదం, ఎన్నో గుండెల్లో విషాదం**

ఎందరో ప్రాణాలను కాపాడిన వైద్యుడి ప్రాణమే రోడ్డు ప్రమాదంలో అనంతలోకాలకు వెళ్లడం విషాదాన్ని మరింత పెంచింది. ఆయన ఆకస్మిక మృతితో ఖమ్మం జిల్లా వైద్యరంగంతో పాటు సామాజిక వర్గాల్లోనూ విషాదఛాయలు అలుముకున్నాయి.

**– మాలజాతి కన్నీటి నివాళి**

డాక్టర్ జగదీశ్ మృతి మాలజాతికి తీరని లోటని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ జాతి నుంచి ఎదిగి ప్రముఖ వైద్యుడిగా వేలాది కుటుంబాలకు సేవలందించిన వ్యక్తిని కోల్పోవడం జీర్ణించుకోలేకపోతున్నామని కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆయన మరణవార్తతో మాలజాతి శోకసంద్రంలో మునిగిపోయింది. మాలజాతి ముద్దుబిడ్డకు కన్నీటి వీడ్కోలు పలుకుతూ.. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పిస్తోంది.డాక్టర్ జగదీశ్ ఆకస్మిక మృతి ఆయన కుటుంబానికే కాదు.. ఆయన వైద్యసేవలు పొందిన వేలాది కుటుంబాలకు, అభిమానులకు, ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని విషాదాన్ని మిగిల్చింది.

# శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కోలాహలంగా గణపతి మహోత్సవాలు



విజయవాడ, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ):-64వ డివిజన్ లోని కండ్రికలో శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకులు కాకొల్లు రవి కుమార్ ఆధ్వర్యంలో 8వ గణపతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 7వ రోజు ఆదివారం ఉదయం కాకొల్లు రవి కుమార్, సతీమణి వరలక్ష్మీతో కలిసి తెల్లవారుజామున వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్య భగవానుడికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి చవితి నవరాత్రి ఉత్సవాలను ఈ నెల నెల 14వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు తెల్లవారుజాము నుంచి వినాయకుని కి ప్రధాన అర్చకులు విశేష పూజలు నిర్వహిస్తారని తెలిపారు. వినాయకుడు విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే దేవుడని, ప్రతి శుభకార్యానికి గణనాథుడి పూజతో శ్రీకారం చుట్టడం మన సంస్కృతిలో ప్రత్యేకమైన సంప్రదాయమని అన్నారు. వినాయక చవితి పర్వదినం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గణనాథుడి, సూర్య భగవానుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల జీవితాల్లో ఉన్న అన్ని విఘ్నాలు తొలగి అభివృద్ధి, విజయాలు చేకూరాలని శ్రీ వినాయకుడిని, సూర్య భగవానుడిని వేడుకున్నాను అని రవికుమార్ అన్నారు. శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్వర్యంలో 8సంవత్సరాల నుండి చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామి వారి సేవకు శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ సభ్యులు, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మధ్యాహ్నం నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.పి.యం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్. బాబు రావు, అజిత్ సింగ్ నగర్ ట్రాఫిక్ సి.ఐ యం.ప్రభాకర్ పాల్గొని అన్న వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు వడ్డించారు. అనంతరం సిహెచ్. బాబు రావు, యం.ప్రభాకర్ లు మాట్లాడుతూ 8సంవత్సరాలుగా శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు కె. రవి కుమార్ కు, కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సాయంత్రం 6:30 గం.లకు మ్యాజిక్ షో, మిమిక్రీ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా భక్తులు, చిన్నారులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర, తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేం శెట్టి నాగమణి,ఇ. హరికృష్ణ రెడ్డి, స్థానిక భక్తులు తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నశాముక్త యువ, వికసిత్ భారత్ కోసం యువత సంకల్పం




గుంటూరు, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: నశాముక్త యువ -- వికసిత్ భారత్ 100 వారాల కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ సంకల్ప సమారోహ్ కార్యక్రమాన్ని గుంటూరులోని ప్రభుత్వ మహిళా కళాశాల లో నిర్వహించారు. మేరా యువ భారత్, గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు పాల్గొని నషా ముక్త సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సంకల్పం చేశారు. నషా పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని, తోటి యువతను కూడా చైతన్యపరచాలని కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేరా యువ భారత్, గుంటూరు డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ, నషా ముక్త యువతే దేశ ప్రగతికి కీలక శక్తి అని పేర్కొన్నారు. యువతలో ఆరోగ్యం, ఫిట్‌నెస్, నషా ముక్త జీవనం మరియు జీవన నైపుణ్యాలపై అవగాహన పెంపొందించడమే ఈ 100 వారాల కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచడంతో పాటు ఆరోగ్యం, క్రీడలు, సానుకూల ఆలోచనలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం. సంతోష్ కుమారి, మాట్లాడుతూ విద్యార్థులు నశా పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలో నషా ముక్త జీవన విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో యువత నషా ముక్త ప్రతిజ్ఞ చేయడంతో పాటు సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నషా ముక్త భారత నిర్మాణంలో యువత భాగస్వామ్యాన్ని పెంచే విధంగా చర్చలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రజలను సుభిక్షంగా చూడాలి.. కసిరెడ్డి"



పెంటపాడు సెప్టెంబర్ 20 (నేటి-శుభోదయ) నియోజకవర్గ ప్రజలను, నాయకులను, అధికారులను విగ్నేశ్వర స్వామివారు సుభిక్షంగా చూడాలని ద్వారక తిరుమల ట్రస్ట్ బోర్డు సభ్యులు కసిరెడ్డి మధులత , తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి దాసరి కృష్ణవేణి అన్నారు. స్థానిక సింహ యూత్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాల జరుగుతున్న వినాయక చవితి ఉత్సవంలో భాగంగా సోమవారం ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో న్యాయ నిర్ణేతలగా మధులత, కృష్ణవేణిలు వ్యవహరించారు. తొలి బహుమతి ప్రసన్న, ద్వితీయ బహుమతికి సంధ్య ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మధులత, కృష్ణవేణి లు మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షములు సింహ యూత్ కు మెండుగా ఉన్నాయన్నారు. స్వామి వారి ఆశీస్సులతో గ్రామం అన్ని విధాల అభివృద్ధి సాధించాలని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు భగవంతుడు అండగా ఉంటున్నాడని అన్నారు. సీనియర్ పాత్రికేయులు అలమండ వెంకట నరసింహారావు మాట్లాడుతూ దళితవాడలో ఇంత ఘనంగా వినయ చవితి ఉత్సవాలను నిర్వహించడానికి గ్రామస్తుల సహకారం మెండుగా ఉందని అన్నారు. అన్ని పార్టీల నాయకులు తమకు సహకారం అందించడం వల్ల వినాయక చవితి ఉత్సవాలను 30 ఏళ్లగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహ యూత్ సభ్యులు బర్రె వంశీ, కొల్లి అంజి, అలమండ రణధీర్ సింహ, మారంపూడి అవినాష్, తారాడి బాలరాజు, పితాని కుమార్, కుందుల సాయి, షేక్ షరీఫ్, మేడపాటి దుర్గారెడ్డి, అలమండ యదు వీర సంగ్రామ సింహ, శశి కుమార్, పితాని కుమార్, బర్రె విజయచంద్రబోస్ తదితరులు ఉన్నారు.

# వైరా మున్సిపాలిటీ 9వ వార్డులో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలో ఏసీపీ సారంగపాణి ప్రత్యేక పూజలు

**– మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏసిపి సారంగపాణి**




ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను వైరా ఏసీపీ సాదుల సారంగపాణి ఆదివారం పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రిలయన్స్ ట్రెండ్స్ సమీపంలో చిన్నారులు ఏర్పాటు చేసిన బాల గణేష్ ఉత్సవ కమిటీ విగ్రహం వద్ద జరిగిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఏసీపీ సారంగపాణికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, చిన్నారులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఏసీపీ సారంగపాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఎస్సై పుష్పాల రామారావుతో కలిసి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏసీపీ ప్రారంభించారు. లిల సుందరయ్యనగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఏసీపీ సారంగపాణి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి మాట్లాడుతూ చిన్నారులు ప్రత్యేకంగా గణనాథుని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని భావితరాలకు సాంస్కృతికి సంప్రదాయాలను చాటి చెప్పే విధంగా చిన్నారులు విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా ప్రజలు గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారని, ఉత్సవాలు అందరికీ ఆనందాన్ని కలిగించేలా నిర్వహించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్, ముదిగొండ మహేష్ ,కొక్కిరేణి లింగయ్య, బాల ఉత్సవ కమిటీ సభ్యులు పెరుమళ్ళ కోటేశ్వరరావు, దారా కృష్ణారావు, అశ్విత్ల నిఖిల్ ,కట్ల సంజు పార్థు , హర్ష, సాయి, పునీత్, లీలా సుందరయ్య నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలూరి రాము ,ఆవుల రవి, సుధాకర్ రెడ్డి, కొత్త రామయ్య కుమారుడు కొత్త వెంకటేశ్వరరావు, నర్సిరెడ్డి, బాబురావు ,సాంబశివరావు, శివ రమేష్ పాశం రవి పొన్నం ప్రసాద్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక దుర్గమ్మ వారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూసూద్



విజయవాడ, సెప్టెంబర్ 20 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి పై ఉన్న శ్రీ కనక దుర్గమ్మ వారి దర్శనానికి ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ ఆదివారం ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఆలయ అధికారులు సోనూసూద్ కు అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేసి అమ్మవారి చిత్రపటాన్ని, శేషవస్త్రాన్ని, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

# గిరిజన బిడ్డ కు అరుదైన జాతీయ స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు




ఖమ్మం, సెప్టెంబర్ 20, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఓ మారుమూల బొక్కల తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ రాంబాబు గత 20 ఏళ్లుగా అధ్యాపక సేవలను గుర్తించి తమిళనాడు రాష్ట్ర రిజిస్టర్ సంస్థ తమిళనాడు ఎక్సలెంట్ ఉపాధ్యాయ సంఘం, శ్రీ శంకర శారద ఇన్స్టిట్యూట్ వారు నిర్వహించిన ప్రైవేట్ పాఠశాల సాధకుల ఉత్తమ అధ్యాపక అవార్డును పుద్దుచేరి (పాండిచేరి ) ఎమ్మెల్యే డాక్టర్. వి. విగ్నేశ్వరన్ చేతుల మీదుగా అందుకున్నారు.తమిళనాడు రాష్ట్రంలోని తిరువారుర్ జిల్లా, పేరాళం పట్టణం లోని శంకర మెట్రిక్ హైయెర్ సెకండరీ స్కూల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డాక్టర్. మహేశ్వరీ నారాయణన్, గౌరవ అతిథులుగా వి. ఆర్. ఇళయరాజా, నాగపట్నం జిల్లా కార్యదర్శి ఎన్. ఆర్. అరుల్ కుమార్. మదర్ గ్లోరి వ్యవస్థాపకులు, ఎమ్. అంటోయిన్ కరీకులన్ సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల కోట్లు.. ముఖేష్ అంబానీ భారీ ప్రకటన




భారతదేశంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) రంగ అభివృద్ధికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ భారీ పెట్టుబడిని ప్రకటించారు. వచ్చే ఏడేళ్లలో ఏఐ మౌలిక సదుపాయాలు, డిజిటల్ సేవల నిర్మాణానికి రూ.10 లక్షల కోట్ల (రూ.10 ట్రిలియన్) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించారు. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో కీలకోపన్యాసం చేసిన ముఖేష్ అంబానీ.. దేశాన్ని 'ఇంటెలిజెన్స్ యుగం' వైపు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "జియో ఇప్పుడు భారతదేశాన్ని ఇంటెలిజెన్స్ యుగంతో అనుసంధానిస్తుంది. ప్రతి పౌరుడికి, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగానికి, సామాజిక అభివృద్ధి ప్రతి కోణానికి, ప్రభుత్వ సేవల ప్రతి విభాగానికి మేధస్సును అందించడమే మా ధ్యేయం" అని పేర్కొన్నారు. జియోతో కలిసి రిలయన్స్ చేపట్టనున్న ఈ పెట్టుబడి ప్రణాళిక ఈ ఏడాదిలోనే ప్రారంభమవుతుందని ముఖేష్ అంబానీ తెలిపారు. ఇది కేవలం ఊహాజనిత పెట్టుబడి కాదని, దేశ నిర్మాణం, దీర్ఘకాలిక వ్యూహాత్మక స్థిరత్వం దిశగా ఓపికతో కూడిన క్రమబద్ధమైన ప్రయత్నమని ఆయన వివరించారు. ప్రస్తుతం ఏఐ రంగంలో అతిపెద్ద అడ్డంకులు గణన సామర్థ్య కొరత, అధిక ఖర్చు అని ముఖేష్ అంబానీ అన్నారు. "అద్దెకు ఇంటెలిజెన్స్" మోడల్‌ను భారతదేశం భరించలేదని ఆయన స్పష్టం చేశారు. జియో డేటా ధరలను ఎలా గణనీయంగా తగ్గించిందో, అదే విధంగా ఏఐ సేవల ఖర్చును కూడా తగ్గిస్తుందని తెలిపారు. ఈ లక్ష్యంతో రిలయన్స్ జియో గిగావాట్ స్థాయి డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసి భారతదేశానికి సార్వభౌమ గణన మౌలిక సదుపాయాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. జామ్‌నగర్‌లో బహుళ-గిగావాట్ ఏఐ మౌలిక సదుపాయాల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా దేశంలో ఏఐ డేటా సెంటర్లు, క్లౌడ్ మౌలిక వసతులు, డిజిటల్ సేవల విస్తరణ, పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలకు ఊతమిస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

# విటమిన్ బి7 ఉండే ఈ ఆహారాలను తీసుకోండి.. జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుంది..



మెరిసే, అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. దీని కోసం ఎన్నో రకాల ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. ఖరీదైన నూనెలను, సీరమ్ లను వాడడం, హెయిర్ ప్యాక్ లను వాడడం వంటివి కూడా చేస్తూ ఉంటారు. అయినప్పటికీ చాలా మంది వారు కోరుకున్న జుట్టును పొందలేకపోతున్నారు. జుట్టు అందంగా, ఆరోగ్యవంతంగా ఉండాలంటే హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు పోషకాహారాన్ని తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. జుట్టు పెరుగుదలకు విటమిన్ బి7 ఎంతో అవసరం. దీనిని బయోటిన్ అని కూడా పిలుస్తారు. జుట్టు, చర్మం, గోళ్ల ఆరోగ్యానికి ఈ విటమిన్ ఎంతో అవసరం. శరీరానికి విటమిన్ బి7 తగినంత అందినప్పుడు మాత్రమే జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయి.

## కోడిగుడ్లు, బాదంపప్పు..

జుట్టు ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు జుట్టు సమస్యలు ఎక్కువగా ఉన్నవారు బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కనుక బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహరాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బయోటిన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో గుడ్డు కూడా ఒకటి. ఇది జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గుడ్డును ఉడికించి తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బాదంపప్పులో కూడా బయోటిన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన కొవ్వులు అంది జుట్టు మెరుస్తుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. దీనిలో బయోటిన్ తో పాటు బీటాకెరోటీన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తినడం వల్ల తలచర్మ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## పాలకూర, చేపలు..

ఆహారంలో భాగంగా పాలకూరను తీసుకోవడం వల్ల అందమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. పాలకూరను తీసుకోవడం వల్ల బయోటిన్ తో పాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవి జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. సాల్మన్ చేపలను తీసుకోవడం వల్ల జుట్టు అందంతో పాటు ఆరోగ్యం కూడా పెరుగుతుంది. వీటిలో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు తల చర్మాన్ని తేమగా ఉంచడంతో పాటు జుట్టు మెరిసేలా చేస్తాయి. పొద్దు తిరుగుడు గింజలు కూడా జుట్టు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో ఎంతో సహాయ పడతాయి. వీటిలో బయోటిన్ తో పాటు విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ఇవి రెండు కూడా జుట్టు పెరుగుదలకు సహాయ పడతాయి.

## మటన్ లివర్, పుట్ట గొడుగులు..

ఇక అవకాడోలు కూడా పుష్కలంగా బయోటిన్ ను కలిగి ఉంటాయి. వీటిలో ఉండే ఆరోగ్యవంతమైన కొవ్వులు జుట్టు పెరుగుదలకు సహాయపడతాయి. మటన్ లివర్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలంగా బయోటిన్ లభిస్తుంది. దీంతో జుట్టు ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు పెరుగుదల కూడా వేగంగా ఉంటుంది. అరటిపండ్లల్లో కూడా తగిన మోతాదులో బయోటిన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు బలంగా తయారవుతుంది. పుట్టగొడుగులు కూడా జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో బయోటిన్ తోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు మూలాలు దెబ్బతినకుండా ఉంటాయి. ఈ విధమైన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు రాలడం తగ్గడంతో పాటు అందమైన, ఒత్తైన జుట్టును సొంతం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# కృత్రిమ మేధ భవిష్యత్తుకు భారత్ దిక్సూచి

ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) ముఖచిత్రంలో భారత్ కేవలం వినియోగదారు మాత్రమే కాదని, రాబోయే కాలంలో ఏఐ భవిష్యత్తును శాసించే ప్రధాన శక్తిగా అవతరించబోతోందని ఆంత్రోపిక్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ డారియో అమోదే ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో పాల్గొన్న ఆయన భారత్‌లోని సాంకేతిక నైపుణ్యం, ఏఐ రంగంలో దేశం చూపిస్తున్న వేగాన్ని ప్రశంసించారు. అమెరికా వెలుపల ఆంత్రోపిక్ తన ఉనికిని వేగంగా విస్తరిస్తున్న తరుణంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## భారత్ - ఆంత్రోపిక్.. వ్యూహాత్మక భాగస్వామ్యం

టోక్యో తర్వాత ఆసియాలోనే రెండో కార్యాలయాన్ని బెంగళూరులో ప్రారంభించిన కొద్ది రోజులకే అమోదే ఈ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐ వినియోగంలో 5.8% వాటాతో భారత్ రెండో అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. టెక్ రంగ నిపుణురాలు ఇరినా ఘోష్‌ను ఆంత్రోపిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించింది. ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఎక్స్-స్టెప్ ఫౌండేషన్, ప్రథమ్, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో ఏఐ వినియోగంపై దృష్టి సారించింది.




## అపార అవకాశాలు

2023 బ్లెచ్లీ పార్క్ సమ్మిట్ నుంచి ఏఐ సాధించిన పురోగతి అద్భుతమని అమోదే అన్నారు. ఏఐ సామర్థ్యం గురించి వివరిస్తూ 'మనం డేటా సెంటర్లను ఏర్పాటు చేసే దిశగా ఉన్నాం. ఇవి మానవాతీత వేగంతో పనిచేయగల ఏఐ ఏజెంట్లు. వేల ఏళ్లుగా పీడిస్తున్న వ్యాధులను నయం చేయగలవు. కోట్ల మందిని పేదరికం నుంచి విముక్తులను చేయగలవు. ఎన్నో అవకాశాలు సృష్టించగలవు' అన్నారు.

సామర్థ్యంతో పాటు ఏఐ వల్ల కలిగే ప్రమాదాలను కూడా అమోదే స్పష్టం చేశారు. స్వయంప్రతిపత్తిలోని పరివర్తన, ఉద్యోగాల కోత, సాంకేతిక దుర్వినియోగం వంటి సవాళ్లను ఎదుర్కోవడంలో భారత్ నాయకత్వం వహించాలని ఆయన కోరారు.

## అమోదే ప్రసంగంలోని ముఖ్యాంశాలు

**భారత్‌లో అభివృద్ధి చేసే ఏఐ నమూనాలు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలుస్తాయి.**

**భారతీయ భాషల్లో ఏఐ మోడళ్లను పరీక్షించేందుకు స్థానిక సంస్థలతో ఆంత్రోపిక్ సహకరిస్తోంది.**

**ప్రపంచ ఏఐ భద్రతా ప్రమాణాలను రూపొందించడంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ పాత్ర కీలకం.**

**ఏఐ వల్ల ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుంది. అయితే ఆటోమేషన్ వల్ల కలిగే సామాజిక మార్పులను ప్రభుత్వం, కంపెనీలు కలిసి సమన్వయం చేసుకోవాలి.**

# ఇచట కలలు అమ్మబడును!

## సమ్‌థింగ్ స్పెషల్

'నాకొక కల వచ్చింది తెలుసా!' అని చెబితే... 'బ్రహ్మాండంగా ఉంది. ప్లీజ్...ఆ కలను నాకు అమ్ముతావా' అని అవతలి వ్యక్తి అడిగితే నవ్వుకుంటాం. ఇప్పుడు నవ్వులాటగా అనిపించినా ఒకప్పుడు ఇలాంటి సంభాషణలు సహజంగా జరిగేవి. వన్స్ అపాన్ ఏ టైమ్ కొరియాలో కలల క్రయ, విక్రయాలు జోరుగా సాగేవి. అలనాటి అరుదైన సంప్రదాయానికి తిరిగి ప్రాణం పోస్తోంది కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్... ఆరవ శతాబ్దంలో కొరియాలో కలల అమ్మకాలు, కొనుగోళ్లు జోరుగా సాగేవి! కలలలో తమకు అదృష్టాన్ని తెచ్చిపెట్టే శకునాలు ఉంటాయని ఒకప్పుడు కొరియాలో బలంగా నమ్మేవాళ్లు. కల గురించి విన్న వ్యక్తి ఆ కల తనకు ప్రయోజనకరంగా ఉంది అని భావిస్తే, తనకు విక్రయించాల్సిందిగా కలలు కన్న వ్యక్తిని అడగవచ్చు. అమ్మడానికి ఆ వ్యక్తి ఓకే అంటే డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. లేదా విలువైన వస్తువు ఏదైనా ఇవ్వవచ్చు.

## ఎస్... ఆధారాలు ఉన్నాయి!

'అకాడమీ ఆఫ్ కొరియన్ స్టడీస్ ఆర్కైవ్స్'లో కలల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. ఉదాహరణకు 1900 సంవత్సరంలో తనకు వచ్చిన కలలో డ్రాగన్, పులి కనిపించిన ఒక వ్యక్తి తన కలను అమ్ముకున్నాడు. అత్యవసరంగా డబ్బు అవసరం ఉండడం వల్లే తన కలను విక్రయించినట్లు ఒప్పంద పత్రంలో ఉంది. కొన్నిసార్లు కలలు అమ్మడానికి ఆ కలల యజమానులు అంగీకరించకపోవచ్చు. తమ కలలు రహస్యంగానే ఉండిపోవాలని అనుకోవచ్చు. తమ కలలను ఇతరులతో పంచుకుంటే వాటి శక్తి తగ్గిపోతుందనుకోవడమే దీనికి కారణం.

## గతం నుంచి వర్తమానంలోకి...

పన్నెండవ శతాబ్దానికి చెందిన కొరియన్ అధికారిక చరిత్ర 'ది హిస్టరీ ఆఫ్ త్రీ కింగ్‌డమ్స్'లో కలల అమ్మకాలకు సంబంధించిన పురాతన కథలు ఉన్నాయి. అలనాటి ఆ పాత సంప్రదాయాన్ని వర్తమానంలోకి తీసుకువచ్చింది లండన్‌కు చెందిన కొరియన్ ఆర్టిస్ట్ లొంగ్సు పార్క్.

## అలా మొదలైంది...

కొన్ని సంవత్సరాల క్రితం లండన్‌లోని ఒక కేఫ్‌లో తన స్నేహితురాలిని కలిసినప్పుడు మాటల మధ్యలో రాత్రి తనకు కలలో టొమాటో సైజ్ బ్లూ బెర్రీ కనిపించిందని చెప్పింది పార్క్. 'ఎంత మంచి కల! నాకు అమ్మేసెయ్' అని ప్రతిపాదించింది ఆ స్నేహితురాలు. పార్క్ స్నేహితురాలు గర్భవతి. గర్భంతో ఉన్న వారికి బ్లూ బెర్రీ కలలో కనిపిస్తే... పండంటి బిడ్డ పుడతాడని కొరియాలో నమ్మకం! తన కలను అమ్మేసింది పార్క్. హోటల్ బిల్‌ను పార్క్ స్నేహితురాలే చెల్లించడంతో డీల్ పూర్తయింది! 'ఇష్ట పూర్వకంగా ఉంటేనే కలల లావాదేవీలు పనిచేస్తాయి' అని చెబుతోంది పార్క్. కొన్ని నెలల తరువాత... పండంటి బిడ్డను కన్నట్లు స్నేహితురాలి నుంచి మెసేజ్ వచ్చింది. దీంతో కొరియన్ సంప్రదాయాలలోని కలల గురించి పార్క్‌కు ఆసక్తి పెరిగింది. ఆ ఆసక్తే కలల వెబ్‌సైట్‌కు శ్రీకారం చుట్టడానికి కారణం అయింది.



## డ్రీమ్ అడ్వర్‌టైజింగ్

మెలకువతో ఉన్నప్పుడే కాదు నిద్రలో ఉన్నప్పుడు కూడా కస్టమర్‌లకు చేరువకావడానికి రకరకాల ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నాయి కొన్ని పెద్ద కంపెనీలు. 'వద్దు బాబోయ్' అనుకున్నా ఆ కంపెనీల అడ్వర్‌టైజ్‌మెంట్‌లు కలలలోకి వస్తాయన్న మాట! తరుచుగా వినిపించే, కనిపించే ఆడియో, వీడియో క్లిప్‌ల ద్వారా వినియోగదారుల సబ్‌కాన్షియస్‌లోకి వెళుతున్నాయి బడాకంపెనీల ప్రకటనలు. ఈ కాన్సెప్ట్‌ను 'డ్రీమ్ అడ్వర్‌టైజింగ్' అంటున్నారు. 'డ్రీమ్ అడ్వర్‌టైజ్‌మెంట్స్ రాబోయే కాలంలో పీడకలగా మారనున్నాయి' అని హెచ్చరిస్తున్నారు స్లీప్ ఎక్స్‌పర్ట్‌లు. అమెరికన్ యువతలో 48 శాతం మందికి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన అడ్వర్‌టైజింగ్ కలలు తరచుగా వస్తున్నట్లు ఒక నివేదిక తెలియజేసింది. కోకా--కోలా, యాపిల్, మెక్‌డోనాల్డ్‌లాంటి ప్రసిద్ధ బ్రాండ్‌లకు సంబంధించిన కలలు వస్తుంటాయట. యాదృచ్ఛికంగా ఈ బ్రాండ్‌లకు సంబంధించిన యాడ్స్ పదే పదే చూడాల్సి రావడం, మెమోరీ రీయాక్టివేషన్ వల్లే ఇలాంటి కలలు వస్తాయని చెబుతున్నారు నిపుణులు.

## కలలు వేలం వేస్తారు!

కలల వేలానికి సంబంధించి లొంగ్సు పార్క్ ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. తమకు వచ్చిన కలల గురించి ఈ వెబ్‌సైట్ ద్వారా ఇతరులతో పంచుకోవచ్చునని తెలియజేసింది. 'మేము కొనుగోలు చేసిన కల నిజమా కాదా అనేది ఎలా తెలుసుకోవాలి. దానికి ఆధారం ఏమిటి' ఈ ప్రశ్నను చాలామంది పార్క్‌ను అడుగుతుంటారు. 'ఆరోజు నుంచి ఈరోజు వరకు కలలను నిరూపించుకునే ఆధారలేవీ లేవు. అది అసాధ్యం కూడా. ఒకరిపై ఒకరికి విశ్వాసమే ప్రధానం. నిజాయితీ మాత్రమే ప్రధానం' అని చెబుతుంది పార్క్. వెబ్‌సైట్‌లో కొన్ని కీలక పదాలు నమోదు చేస్తారు. ఉదాహరణకు 'పాము' అనే కీవర్డ్ కనిపించింది అనుకుందాం. అది పాము కలకు సంబంధించిన వ్యక్తి గురించి సమాచారాన్ని అందిస్తుంది. పాములు కలలో కనిపిస్తే కొరియన్ సంప్రదాయం ప్రకారం జీవితంలో, కెరీర్‌లో విజయం సాధించబోతున్నారని అర్థం. మంటల్లో ఇల్లు ఉన్నట్లు కల వస్తే కష్టాలు కాలిపోతున్నాయని అర్థం. చెడు శకునాలకు సంబంధించిన కలలు కూడా ఉన్నాయి. పండ్లు ఊడిపోయినట్లు కల వస్తే సన్నిహిత వ్యక్తిని కోల్పోతున్నారని అర్థం.

## ఆ కలే... అవతార్!

'కలలదేముంది? ఇలా వస్తాయి... అలా పోతాయి' అని రాత్రి కలలను తేలికగా తీసుకోవడానికి లేదు. ఎన్నో కలలు ఎన్నో ఆవిష్కరణలకు కారణం అయ్యాయి. అద్భుతమైన ఆలోచనలు ఎన్నో తనకు కలల రూపంలోనే వచ్చాయని చె??పారు ప్రసిద్ధ శాస్త్రవేత్త నికోలా టెస్లా. తన ఆత్మకథ 'మై ఇన్వెన్షన్స్'లో కలల ప్రస్తావన ఉంటుంది. చరిత్రలో అత్యధిక వసూళ్లు సాధించిన 'అవతార్' గురించి పరిచయం అక్కర్లేదు. 'అవతార్' ఐడియా జేమ్స్ కామెరూన్‌కు ఎలా వచ్చింది అనేది ఆసక్తికర విషయం. కామెరూన్ యువకుడిగా ఉన్నప్పుడు రాత్రి ఒక కల వచ్చింది. ఆ కలలో అతడికి మరో లోకం కనిపించింది. బంగారంలా మెరుస్తున్న చెట్లు, అందమైన జీవులతో ఉన్న అద్భుత లోకం ఇది. ఆ కల కామెరూన్‌తో ఉండి చివరికి అవతార్‌లో పండోర ప్రపంచంగా రూపం దాల్చింది. 'పందొమ్మిది సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు నేను కన్న కల అది' అని 'అవతార్' గురించి చెబుతుంటారు కామెరూన్.

# ముంబై, బెంగళూరుల్లో ఓపెన్‌ఏఐ కార్యాలయాలు




ప్రముఖ జనరేటివ్ ఏఐ చాట్ జీపీటీ మాతృసంస్థ 'ఓపెన్‌ఏఐ' తన భారతీయ కార్యకలాపాలను విస్తరిస్తోంది. ఇప్పటికే న్యూఢిల్లీలో తన కార్యాలయం ప్రారంభించిన సంస్థ ఈ ఏడాది చివర్లో ముంబై, బెంగళూరుల్లో రెండు కొత్త కార్యాలయాలను ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో పాల్గొనేందుకు భారత్ వచ్చిన ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆల్ట్‌మన్ స్పందిస్తూ.. భారతదేశంలో ఏఐని వేగంగా స్వీకరిస్తుండడంపై సామ్ ఆల్ట్‌మన్ ప్రశంసలు కురిపించారు. 'భారతదేశం ఇప్పటికే ఏఐ వినియోగంలో ప్రపంచ దేశాల కంటే ముందు వరుసలో ఉంది. ఇక్కడి అద్భుతమైన సాంకేతిక ప్రతిభ, ఏఐ పట్ల ప్రజల్లో ఉన్న ఆశావాదం, ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతు ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా ఏఐని ఎలా అభివృద్ధి చేయవచ్చో భారత్ ప్రపంచానికి దిక్సూచిగా మారనుంది' అన్నారు. ముంబై, బెంగళూరు కార్యాలయాల ద్వారా స్థానిక మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యాభివృద్ధి, భారతీయ సంస్థలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలను పెంచుకోవడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 'భారతదేశం కోసం, భారతదేశంలో, భారత్‌తో కలిసి ఏఐని నిర్మించడమే మా సంకల్పం' అని ఆయన తెలిపారు.

## బాల్యమిత్రుడికి ప్రధాని మోదీ అభయం.. కదిలిన యంత్రాంగం



ఢిల్లీ : తన 37 ఏళ్ల క్రితం నాటి భూవివాదాన్ని పరిష్కరించాలని అస్గర్ అలీ వోహ్రా (81) తన బాల్య మిత్రుడు ప్రధాని మోదీని కోరారు. అందుకు ప్రధాని మోదీ అభయమిచ్చారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. గుజరాత్‌లోని వద్‌నగర్‌లో ప్రధాని మోదీతో కలిసి చదువుకున్న 81 ఏళ్ల అస్గర్ అలీ వోహ్రా తన భూ వివాదంపై జోక్యం చేసుకోవాలని ప్రధానిని అభ్యర్థించారు. మహారాష్ట్రలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భూ వివాదంపై కేంద్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని ఆయన కోరారు. మహారాష్ట్రలోని మీరా రోడ్ ప్రాంతానికి చెందిన అస్గర్ అలీ వోహ్రా (81) ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని నేరుగా కలిశారు. 1989లో ముంబై భాయందర్ ఈస్ట్ పరిధిలోని నవ్‌ఘర్ ప్రాంతంలో సుమారు 2,810 చదరపు మీటర్ల భూమిని తాను రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ద్వారా కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. అయితే 2011లో 'స్వయం బిల్డర్స్', స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర మెహతాకు చెందిన 'సెవెన్ ఎలెవన్ కన్ స్ట్రక్షన్' సంస్థలు తన భూమిని కబ్జా చేశాయని వోహ్రా ఆరోపించారు. అసలు యజమానికి తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టించి, ఆ భూమిని రెండు భాగాలుగా విభజించి ఆ రెండు సంస్థల పేరిట ఆక్రమించుకున్నారని ఆయన వాపోయారు. ఈ భూ వివాదానికి సంబంధించి 2015లోనే ఎఫ్ఐఆర్ నమోదైనప్పటికీ, కేసు కోర్టులో పెండింగ్‌లో ఉంది. దశాబ్దాలుగా రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు, పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగకపోవడంతో చివరికి ఆయన ప్రధాని మోదీని ఆశ్రయించారు. తన గోడు వెళ్లబోసుకున్న వోహ్రాకు ప్రధాని సానుకూలంగా స్పందించి అభయమిచ్చారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్నాయక్ విడుదల చేయగా, ప్రధాని తన బాల్య స్నేహితుడికి తగిన న్యాయం అందేలా చూస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని కార్యాలయ జోక్యంతో కదిలిన మున్సిపల్ యంత్రాంగం ఈ ఉదంతంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 16న ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక విచారణకు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా 'సెవెన్ ఎలెవన్ కన్ స్ట్రక్షన్', 'స్వయం బిల్డర్స్' ప్రతినిధులకు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు.

## ఢిల్లీలో అగ్ని ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం




ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని స్వరూప్ నగర్ ప్రాంతంలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. ఢిల్లీలోని వాయువ్య ప్రాంతమైన స్వరూప్ నగర్‌లో ఆదివారం ఉదయం ఒక గోడౌన్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు దాదాపు 15 అగ్నిమాపక యంత్రాలను ఘటనా స్థలానికి రప్పించారు. ఈ ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. ప్రాథమిక నివేదికల ప్రకారం, భయాందోళనల మధ్య కొందరు స్థానికులు భవనాల పైనుంచి దూకడం వల్ల మరికొందరికి గాయాలైనట్లు సమాచారం. మంటలు చెలగడానికి అసలు కారణం ఏమిటి అనే కోణంలో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది విచారణ జరుపుతున్నారు.

## కొత్త కమిషనర్‌గా కేతరిన్ శరణ్య బాధ్యతలు



తమిళనాడు: వేలూరు కార్పొరేషన్‌ను హరిత నగరంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన కేతరిన్ శరణ్య అన్నారు. వేలూరు కమిషనర్‌గా పనిచేస్తున్న సుల్తానాను చెన్నైకి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అదే స్థానంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్న కేతరిన్ శరణ్యను నియమించారు. దీంతో శనివారం ఉదయం ఆమె వేలూరులో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ వేలూరు కార్పొరేషన్‌లోని సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అధిక ప్రాదాన్యత ఇస్తామన్నారు. అదే వ్యిధంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాగా కమిషనర్ కేతరీన్ శరణ్య వేలూరు ఎస్పీ శివరామన్ సతీమణి కావడం గమనార్హం.

## రాహుల్, ప్రియాంకతో మలేసియా ప్రధాని భేటీ



న్యూఢిల్లీ: 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు కోసం భారత్‌కు వచ్చిన మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహిం ఆదివారం లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. దీనిలో రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా కూడా పాల్గొన్నారు. ముగ్గురూ కలిసి అల్పాహారం స్వీకరిస్తూ, పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. అన్వర్ ఇబ్రహిం రాహుల్ గాంధీని కలిసిన సమయంలో ఇరువురు పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం అల్పాహార టేబుల్ వద్దకు వెళ్లారు. అక్కడ ప్రియాంకా గాంధీ వాద్రా కూడా ఉండటంతో ముగ్గురూ కలిసి అల్పాహారం చేస్తూ మాట్లాడుకున్నారు. అయితే చర్చించిన అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికాలేదు. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో శనివారం ప్రధాని నరేంద్ర మోదీ, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహిం న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. రక్షణ, వాణిజ్యం, డిజిటల్ సాంకేతికత, సెమీకండక్టర్లు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు చర్చించారు. ఫిబ్రవరి 2026లో మోదీ మలేసియా పర్యటన సందర్భంగా వచ్చిన ఫలితాలపైనా చర్చ జరిగినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ-భద్రత, సెమీకండక్టర్లు, మౌలిక వసతులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, ఇంధనం, ఫిన్‌టెక్, విద్య, పర్యాటకం తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకార పురోగతిని నేతలు సమీక్షించారు.

# చైనా రూటే సెపరేటు

**జాబిల్లిపైకి చాంగీ--7 ప్రయోగం త్వరలో**

**నీటి రూపురేఖలు, వాడకాలపై పరిశోధనలు**

**రష్యాతో కలిసి రీసెర్చ్ సెంటర్ నిర్మాణానికి ప్రణాళికలు**



జాబిల్లి దక్షిణ ధ్రువం వద్ద నీళ్లున్నాయని తెలుసు. కానీ ఏ రూపంలో? ఎంత మోతాదులో? మనం వాడుకోగలమా? ఆసక్తికరమైన ఈ ప్రశ్నలన్నింటికీ త్వరలోనే సమాధానాలు తెలియనున్నాయి. అంతా చైనా ప్రయోగిస్తున్న ఛాంగీ--7 యాత్ర ఫలితం. ఒక పక్క నాసా తన ఆర్టిమిస్--3 ప్రోగ్రామ్ ద్వారా జాబిల్లిపై శాశ్వత మానవ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తూంటే.. ఇంకోవైపున చైనా వినూత్నమైన రీతిలో జాబిల్లిపై తన ముద్ర వేసేందుకు కృషి చేస్తూండటం విశేషం. జాబిల్లిపై నీరున్న విషయం తెలిసి ఇప్పటికి 20 ఏళ్లు అవుతోంది. తెలియనిదల్లా అది ఏ రూపంలో ఉంది? వంటి వివరాలు మాత్రమే. ఎందుకంటే కొన్ని వందల కోట్ల సంవత్సరాలుగా సూర్యరశ్మి సోకని అంటే వెలుగు అస్సలు లేని ప్రాంతంలో నీటి ఉనికిని శాస్త్రవేత్తలు గుర్తించారు. అక్కడి ఉష్ణోగ్రతలు --200 డిగ్రీ సెల్సియస్ వరకూ ఉంటాయని అంచనా. అంతటి శీతల పరిస్థితుల్లో నీరు ఏ రూపంలో ఉందో? మనం దాన్ని ఎలా వాడకానికి అనువుగా మార్చుకోవాలో ఇప్పటివరకూ తెలియదు. ఈ లోపాలన్నింటినీ సరిదిద్దేందుకు చైనా ప్రయత్నిస్తోంది. వచ్చే నెలలో జరిగే చాంగీ--7 ప్రయోగం ఈ దిశగా వేస్తున్న తొలి అడుగు. జాబల్లిపైకి ఇటీవలే జరిగిన ఒక ప్రయోగం విఫలమైనప్పటికీ చైనా సరికొత్త ఇంజిన్‌తో తాజా ప్రయత్నం చేస్తోంది.

### చాంగీ--7 లక్ష్యాలేమిటి?

ఇప్పటివరకూ జాబిల్లి దక్షిణ ధ్రువం పైకి జరిగిన అంతరిక్ష ప్రయోగాల కంటే చాంగీ--7 భిన్నమైంది. ఎందుకంటే ఇందులో ఒక ఆర్బిటర్, ల్యాండర్, రోవర్‌తోపాటు ఒక హాపర్ కూడా ఉంటాయి. 2024 మార్చిలోనే ప్రయోగించి ప్రస్తుతం కక్ష్యలో ఉన్న క్యూకియా--2 రిలే శాటిలైట్ కూడా చాంగీ--7 ప్రయోగానికి ఎంతో ఉపయోగపడనుంది. చాంగీ--7 కచ్చితంగా ఎక్కడ ల్యాండ్ అవుతుందన్నది ఇప్పటికైతే తెలియదు కానీ.. ఆర్టిమిస్--3 ద్వారా నాసా ఏర్పాటు చేయాలని అనుకుంటున్న కేంద్రం కోసం ఎంపిక చేసిన షాకిల్‌టన్ క్రేటర్‌కు సమీపంలోనే సూర్యరశ్మి తాకే చోట ఉండవచ్చునని అంచనా. ఈ మొత్తం ప్రయోగంలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది 'హాపర్'గురించి. ఇది చక్రాలున్న రోవర్ లాంటిది కాదు. అక్కడి నేలలో గుంతల్లాంటివి కానీ, నెర్రెలు కానీ ఉంటే వాటిని దాటేందుకు ఎగరగల సామర్థ్యం ఉన్నది. సాధారణ వాహనాలు ప్రయాణించలేని లోతులకు కూడా ఇది వెళ్లగలదు. ఆర్టిమిస్--3 ద్వారా నాసా కూడా జాబిల్లిపైని నీటిని, వనరులను గుర్తించి వాడుకునేందుకు చైనా కంటే భిన్నమైన మార్గంలో ప్రయత్నిస్తోంది. చాంగీ--7 చైనా ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు కాగా... నైసా వాణిజ్యస్థాయిలో ప్రైవేట్ సంస్థల ద్వారా లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తోంది. చాంగీ--7 జాబిల్లి దక్షిణ ధ్రువం వద్ద ఉపయోగించదగ్గ వనరులు ఏమేం ఉన్నాయి? అన్నదానిపై కూడా దృష్టి పెట్టనుంది. రెండేళ్ల తరువాత అంటే 2028లో జరిగే చాంగీ--8 ద్వారా ఈ వనరులను వాడుకోవడం ఎలా? అన్నదాన్ని పరిశీలించాలన్నది చైనా ఆలోచన. తరువాతి దశలో భాగంగా మానవ సిబ్బంది జాబిల్లిపైకి చేరతారు. చైనా నేషనల్ స్పేస్ అడ్మినీ?రస్టేషన్, రష్యాకు చెందిన రస్‌కాస్మోస్ స్పేస్ ఏజెన్సీలు రెండు కలిసి "ఇంటర్నేషనల్ లూనార్ రీసెర్చ్ స్టేషన్"నిర్మాణం చేపడతాయి. ఏతావాతా... జాబిల్లిపైకి చేరడం ఎలా అన్నది 20వ శతాబ్ధపు అతిపెద్ద సాంకేతికపరమైన సవాలుగా నిలిస్తే... మనిషి అక్కడ ఎలా బతకాలన్నది ఈ శతాబ్ధపు ముఖ్యమైన ప్రశ్నగా అవతరిస్తోందన్నమాట!!!

# ఏనుగు చర్మం టైల్‌తో కూల్ కూల్ కూల్!

ఏసీల్లాంటివి లేకుండానే ఇల్లు చల్లగా ఉంటే భలే బాగుంటుంది కదా? కొంచెం ఖర్చు, శ్రమకోరిస్తే ఇందుకు ఎన్నో మార్గాలు న్నాయి కానీ... పెన్సిల్వేనియా యూనివర్సిటీ శాస్త్ర వేత్తలు తాజాగా ఇంకో సరికొత్త మార్గాన్ని ఆవిష్క రించారు. అడవి ఏనుగుల ను స్ఫూర్తిగా తీసుకుని వాటి చర్మాలను పోలిన సిమెంట్ టైల్స్ తయారు చేశారు వీరు. బయటి గోడలకు వీటిని వాడితే ఇంటిలోపల ఉష్ణోగ్రతలు 6 నుంచి 11 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గుతాయని పరీక్షల్లో నిర్ధారణ అయ్యింది కూడా. ఆసక్తికరమైన ఈ పరిశోధన వివరాలు... ఆఫ్రికాలోని ఏనుగులు మటమటలాడే ఎండల్లోనూ భేషుగ్గా బతికేయగలవు. ఏనుగు చర్మం మందంగా ఉండటం ఒక్కటే కారణం కాదు. చర్మం పైభాగంలో ఉండే పగుళ్లలో నీరు చేరిపోయి... నెమ్మదిగా ఆవిరవుతూ చల్లదనం అందిస్తుంది. ఇదే విషయాన్ని పెన్సిల్వేనియా వర్సిటీ శాస్త్రవేత్తలు భవన నిర్మాణ సామగిర తయారీకి వాడారు. సిమెంట్, డైఆటమేషియస్ మట్టి (కీటకనాశినులుగా చల్లే తెల్లటి పొడిలాంటి మట్టి) సాయంతో పలకల్లాంటివి తయారు చేశారు. వీటిలోనూ పగుళ్లు ఉంటాయి. కాకపోతే అవి ఎలా ఉండాలన్నది మనం నిర్ణయించవచ్చు. ఇలా చేయడం వల్ల వాటిల్లోకి నీరు చేరడమే కాకుండా... ఉపరితలం మొత్తమ్మీద నెమ్మదిగా వ్యాపిస్తుంది కూడా. ఎండ వేడికి ఈ నీరు నెమ్మదిగా ఆవిరవుతూ వేడిని విడుదల చేస్తుంది. తద్వారా లోపలి ప్రాంతం చల్లగా మారుతుంది. శాస్త్రవేత్తలు చేసిన ప్రయోగాల్లో ఈ టైల్స్ దిగువన ఉష్ణోగ్రతలు 32 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉంటే, పగుళ్లు ఉన్న టైల్స్‌లో ఉష్ణోగ్రత 42 డిగ్రీలుగానూ, పగుళ్లు లేని టైల్స్ ఉపరితలంపై ఉష్ణోగ్రత 52 డిగ్రీల సెల్సియస్‌గానూ ఉన్నట్లు తెలిసింది. పగుళ్లు లేని టైల్స్‌లో ఉపరితల ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటే.. ఉన్నదాంట్లోని నీరు కారణంగా ఉష్ణోగ్రత పది డిగ్రీ సెల్సియస్ తక్కువగా ఉందన్నమాట. పైగా ఈ చల్లదనం దాదాపు 20 గంటలపాటు అలాగే ఉండటం విశేషం. ఈ రకమైన



టైల్స్ వాడితే ఇంటి లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి ఏసీ, కూలర్‌ల వంటివాటి వినియోగం గణనీయంగా తగ్గే అవకాశం ఏర్పడుతుంది. భవిష్యత్తులో ఉష్ణోగ్రతలు పెరిగినప్పుడల్లా ఈ టైల్స్‌పైకి ఆటోమెటిక్‌గా నీరు చిమ్మేలా ప్రత్యేక వ్యవస్థను అభివృద్ధి చేసేందుకూ ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### ప్రయోగం ప్రాముఖ్యత ఏమిటంటే...

భారతదేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఎండాకాలం వేడి ఏటికేడు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. దీంతోపాటే ఏసీల వాడకం.. ఫలితంగా విద్యుత్తు వినియోగం కూడా కొండెక్కుతోంది. ఈ ఏడాది మే నెల వరకూ భారత్‌లో సుమారు కోటీ యాభై లక్షల ఏసీలు అమ్ముడుపోయినట్లు సమాచారం. వడగాడ్పులు, రుతుపవనాల ఆలస్యం వంటి కారణాలతో ఏసీలు ఎక్కువగా వాడటం వల్ల మే నెలలోనే దేశ గరిష్ట విద్యుత్తు వినియోగం 22 గిగావాట్లకు చేరిందని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో చౌక పద్ధతుల్లో ఇళ్లలో చల్లదనాన్ని అందించే ఏర్పాట్లు ఎంతైనా ఆహ్వానించదగ్గవి.

# ఎల్ నినో సెగ.. ప్రపంచ వాణిజ్య మార్గాలకు గండం?!

ప్రపంచాన్ని ఎల్ నినో రూపంలో మరో సంక్షోభం వెంటాడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న దీని ప్రభావం.. నవంబర్, డిసెంబర్ నుంచి మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత్ సహా అనేక దేశాలు ఈ పరిణామాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ తరుణంలో.. ఎల్ నినో ప్రభావం ఇప్పుడు వాతావరణాన్ని దాటి ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన సముద్ర మార్గాలపైనా కనిపిస్తోంది. ఎల్ నినో అంటే కేవలం వర్షాలు, ఉష్ణోగ్రతలకు సంబంధించిన మార్పు మాత్రమే కాదు. సముద్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ నమూనాల్లో వచ్చే మార్పులు.. నీటి లభ్యత నుంచి రవాణా వ్యవస్థల వరకు ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషించే నౌకాయాన మార్గాలు కూడా ఈ పరిణామాల నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. నీటి మట్టాలు తగ్గడం, కరవు పరిస్థితులు పెరగడం వంటి పరిణామాలు అంతర్జాతీయ షిప్పింగ్‌కు సవాల్‌గా మారుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణగా అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాలను కలిపే పనామా కాలువ నిలుస్తోంది. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఈ జలమార్గం ద్వారా ప్రతి ఏడాది




వేలాది నౌకలు ప్రయాణిస్తాయి. అయితే పొడి వాతావరణ పరిస్థితుల కారణంగా కాలువలో నీటి నిల్వలు తగ్గడంతో.. నౌకల రాకపోకలపై పరిమితులు విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణ పరిస్థితుల్లో రోజుకు దాదాపు 40 నౌకలు ప్రయాణించే పనామా కాలువలో.. నీటి కొరత కారణంగా ఈ సంఖ్యను తగ్గిస్తున్నారు. దీనివల్ల సరకు రవాణా ఆలస్యం కావడం, నౌకల నిర్వహణ ఖర్చులు పెరగడం, చివరకు వినియోగదారులపై ధరల భారం పడే అవకాశం ఉంది. సెప్టెంబర్ నుంచి పరిమితులు మరింత కఠినం కావొచ్చని అంచనా వేస్తున్నారు.

### మరి హార్ముజ్‌పై ప్రభావం ఉంటుందా?

ప్రపంచ చమురు సరఫరాలో అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిపై ఎల్ నినో ప్రత్యక్ష ప్రభావం చూపకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అక్కడి పరిణామాలు ప్రధానంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, భద్రతా పరిస్థితులు, దేశాల మధ్య సంబంధాలపైనే ఆధారపడి ఉంటాయి. అయితే ఎల్ నినో కారణంగా ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం, ఇంధన వినియోగం, సరఫరా వ్యవస్థల్లో మార్పులు చోటుచేసుకుంటే.. పరోక్షంగా హార్ముజ్ ద్వారా జరిగే చమురు రవాణాపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. కరవు, పంటల నష్టం, రవాణా అంతరాయాలు పెరిగితే.. అంతర్జాతీయ



మార్కెట్లలో చమురు, ఆహార ధరలపై ఒత్తిడి పెరగొచ్చు. ప్రపంచ ఇంధన సరఫరాలో హార్ముజ్ జలసంధి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో.. అక్కడ ఏ చిన్న అంతరాయం ఏర్పడినా దాని ప్రభావం ప్రపంచ మార్కెట్లపై కనిపించే అవకాశం ఉంది. ఎల్ నినో ప్రత్యక్ష కారణం కాకపోయినా.. వాతావరణ మార్పులతో పెరిగే ఆర్థిక ఒత్తిళు ,, సరఫరా వ్యవస్థల్లో అస్థిరతలు ఇంధన రంగానికి కొత్త సవాళ్లుగా మారవచ్చు.

### ఇతర జలమార్గాలకూ ముప్పు

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే పొడి వాతావరణ పరిస్థితులు ప్రపంచంలోని మరికొన్ని కీలక జలమార్గాలపైనా ఒత్తిడి పెంచుతున్నాయి. అయితే ప్రతి ప్రాంతంలో దీనికి కారణాలు వేర్వేరుగా ఉంటాయి. తీవ్రమైన వేడి, తక్కువ వర్షపాతం, కరవు పరిస్థితులు కొనసాగితే నదులు, కాలువల్లో నీటి మట్టాలు తగ్గి.. నౌకా రవాణాకు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. యూరప్‌లోని రైన్ నది వంటి ప్రధాన నదీ మార్గాలు పరిశ్రమలు, సరకు రవాణాకు ఎంతో కీలకం. నీటి మట్టాలు తగ్గినప్పుడు పెద్ద నౌకలు పూర్తిస్థాయిలో



సరకు మోసుకెళ్లలేవు. దీంతో రవాణా సామర్థ్యం తగ్గడం, ఖర్చులు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి. డాన్యూబ్ వంటి ఇతర కీలక నదీ మార్గాల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఏర్పడితే.. ఇంధనం, ముడి సరుకులు, పారిశ్రామిక ఉత్పత్తుల సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంది. అంటే.. ఎల్ నినో ప్రభావం కేవలం సముద్రాల్లోనే కాదు.. నదులు, కాలువల ద్వారా జరిగే ప్రపంచ వాణిజ్యంపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. వాతావరణ మార్పులతో పెరుగుతున్న తీవ్ర పరిస్థితులు భవిష్యత్తులో రవాణా వ్యవస్థలకు కొత్త సవాళ్లుగా మారనున్నాయి.

### ప్రపంచ వాణిజ్యానికి మరో సవాల్

కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ సరఫరా వ్యవస్థలు ఇప్పటికే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు, వాణిజ్య వివాదాలు సరఫరా గొలుసులను ప్రభావితం చేశాయి. ఇప్పుడు ఎల్ నినో కూడా మరో సవాల్‌గా మారుతోంది. ఒక ప్రాంతంలో కరవు కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు తగ్గడం.. మరో ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యాల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతినడం.. ఇవన్నీ కలిపి ప్రపంచ మార్కెట్లపై ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా ఆహార పదార్థాలు, ముడి సరుకులు, ఇంధన సరఫరాలో మార్పులు వస్తే.. ద్రవ్యోల్బణం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

### భారత్‌కు ముప్పు ఎంత?

ఎల్ నినో ప్రభావం భారత్‌కు అత్యంత కీలకమైన అంశం. దేశ వ్యవసాయం ఎక్కువగా రుతుపవనాలపై ఆధారపడటం వల్ల వర్షపాతం మార్పులు నేరుగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే పంటల దిగుబడి తగ్గడం, నీటి వనరులపై ఒత్తిడి పెరగడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రపంచ సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఏర్పడితే.. చమురు, ఎరువులు, ఆహార దిగుమతుల ధరలు పెరిగే అవకాశం ఉంటుంది.

### వాతావరణం నుంచి ఆర్థిక వ్యవస్థ వరకు..

ఒకప్పుడు ఎల్ నినోను కేవలం వాతావరణ పరిణామంగా మాత్రమే చూశారు. కానీ ఇప్పుడు ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే శక్తిగా మారింది. సముద్ర మార్గాల నుంచి వ్యవసాయ క్షేత్రాల వరకు.. ఇంధన మార్కెట్ల నుంచి ఆహార సరఫరా వరకు.. ఎల్ నినో ప్రభావాలు అనేక రంగాలపై పడే అవకాశం ఉంది. పసిఫిక్ మహాసముద్రంలో మొదలైన ఈ పరిణామం.. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ప్రభావాలు చూపుతుందో రాబోయే నెలలు కీలకంగా మారనున్నాయి. అందుకే దేశాలు ముందుగానే అప్రమత్తమై.. సరఫరా వ్యవస్థలు, వ్యవసాయ ప్రణాళికలు, విపత్తు నిర్వహణ చర్యలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



## కుటుంబంతో రష్మిక..ఎన్ని కోట్లు సంపాదించినా రాని సంతోషం!

అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకోవాల్సి రావడం బాధాకరమే అయినా



అదే సమయంలో తనకు ఇష్టమైన కుటుంబంతో గడపడానికి సమయం దొరకడం సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు స్టార్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న రష్మికా మందన్నా సినిమాలకు బ్రేక్ ఇచ్చి కుటుంబంతో సమయం గడుపుతున్నారు. నిరంతరం షూటింగ్‌లు, విమాన ప్రయాణాలు, బిజీ షెడ్యూళ్లతో తీరికలేకుండా గడిపే నేషనల్ క్రష్‌కు చిన్నపాటి గాయం .. అనారోగ్యం కారణంగా విరామం దొరికింది. కెరీర్ పరంగా ఎంతో బిజీగా ఉన్న ఈ భామకు ఆరోగ్య సమస్య ఒకరకంగా తన కుటుంబంతో కలిసి ఉండే సువర్ణావకాశాన్ని తెచ్చిపెట్టింది. వ్యాపారాలు, కోట్ల రూపాయల పారితోషికాలు, స్టార్‌డమ్ ఎంత ఉన్నప్పటికీ కుటుంబంతో గడిపే ఆనందం ముందు అవేవీ సరిపోవని రష్మిక అనుభూతి చెందుతున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో కుటుంబ సభ్యులకు దూరం అయిన అమ్మడు ఇప్పుడు పూర్తిగా ఇంటి పట్టునే ఉంటూ ఆనందంగా గడుపుతున్నారు. ఎంత సంపాదించినా దొరకని మానసిక ప్రశాంతత కుటుంబంతో గడిపే క్షణాల వల్లే సాధ్యమవుతుందని ఈ విరామం ద్వారా రష్మిక తెలుసుకుంటున్నారు. ఓటీటీ రంగాన్ని ఏలుతున్న కామెడీ, రియాలిటీ షోలు షూటింగ్ సెట్స్, కెమెరాలు, లైట్ల హడావుడికి దూరంగా ఇంట్లో కుటుంబ సభ్యులతో గడుపుతున్న క్షణాలు తనకు ఎంతో ఊరటనిస్తున్నాయని సన్నిహితులు చెబుతున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ అమ్మ చేతి వంటలను ఆస్వాదిస్తూ ప్రియమైన వాళ్లతో నవ్వుతూ గడుపుతున్న రోజులు రష్మికకు కోట్ల విలువైన సంపదలా కనిపిస్తున్నాయి. నిత్యం ఒత్తిడితో కూడుకున్న సినీ జీవితానికి ఇది అద్భుతమైన విరామమని చెప్పకనే చెబుతుంది. అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకోవాల్సి రావడం బాధాకరమే అయినా? అదే సమయంలో తనకు ఇష్టమైన కుటుంబంతో గడపడానికి సమయం దొరకడం సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. కెరీర్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు ఎక్కడా ఆగకుండా వరుస చిత్రాలతో దూసుకెళ్తున్న రష్మికకు ఈ విశ్రాంతి శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఎంతో అవసరమైంది. ఆరోగ్యాన్ని మించిన సంపద లేదనే సత్యాన్ని ఈ సంఘటన మరోసారి నిరూపిస్తుంది. చిన్న విరామం ద్వారా రష్మిక తనలోని సృజనాత్మకతను పునరుద్ధరించుకోవడంతో పాటు, అప్ కమింగ్ ప్రాజెక్ట్‌ల కోసం కొత్త శక్తిని కూడగట్టుకుంటున్నారు. సినిమా పరిశ్రమలో ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా వ్యక్తిగత జీవితానికి, కుటుంబానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను ఈ అనుభవం ఆమెకు మరింత స్పష్టం చేస్తుంది. అభిమానులు సైతం తమ అభిమాన నటి త్వరగా కోలుకోవాలని కోరుకుంటూనే.. కుటుంబంతో ఆనందంగా గడుపుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దొరికిన ఈ ప్రశాంతమైన సమయం రష్మికకు కొత్త ఉత్సాహాన్ని ఇవ్వడమే కాకుండా జీవితంలోని అసలైన విలువలను మరోసారి గుర్తు చేస్తుంది. విరామం ముగిసిన తర్వాత రష్మిక మరింత ఉత్సాహంతో రెట్టింపు శక్తితో రంగుల ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. సంపాదన, కీర్తి కంటే ఆప్యాయతలు, అనుబంధాలే మనిషికి అసలైన బలాన్ని ఇస్తాయనేదానికి రష్మిక జీవితంలోని ఈ ఘట్టం చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది.

## శోభితా శీర్ శారీ లుక్ వైరల్.. నెటిజన్లు ఫిదా!





తెలుగు భామ, వర్సటైల్ యాక్ట్రెస్ శోభితా ధూళిపాళ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె నటనతో కాకుండా, తన అదిరిపోయే ఫ్యాషన్ సెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. తెలుగు భామ, వర్సటైల్ యాక్ట్రెస్ శోభితా ధూళిపాళ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె నటనతో కాకుండా, తన అదిరిపోయే ఫ్యాషన్ సెన్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు.

ఇండియా కూతుర్ ఫ్యాషన్ వీక్ 2026లో డిజైనర్ రాహుల్ మిశ్రా కోసం 'దేవి' అవతారంలో మెరిసిన ఆమె, తాజాగా ఆ ఈవెంట్‌కు సంబంధించిన సరికొత్త ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ పిక్స్ చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు.. ఐవరీ శారీలో రాయల్ లుక్: శోభితా ధూళిపాళ షేర్ చేసిన ఫోటోల్లో ఐవరీ కలర్ లేస్ శారీ, దానికి మ్యాచింగ్ నెట్ పల్లూ ధరించి కనిపించారు. ఇక దీనికి కాంబినేషన్‌గా మెడలో ఎమరాల్డ్ (పచ్చల) చోకర్, మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ మరియు సాఫ్ట్ కర్లీ హెయిర్ స్టైల్‌తో వేదికపై దేవకన్యలా మెరిసిపోయారు. ఈ రాయల్ అండ్ క్లాసీ లుక్ ఆమెకు మరింత గ్లామర్‌ను తెచ్చిపెట్టింది. - ఓటీటీ రంగాన్ని ఏలుతున్న కామెడీ, రియాలిటీ షోలు కలర్‌ఫుల్ అండ్ డ్రీమీ ఫోటోషూట్: కొత్తగా షేర్ చేసిన పిక్స్‌లో శోభిత ఎంతో ఆనందంగా తిరుగుతూ పోజులిచ్చారు. ఆమె సారీ దుపట్టా గాలిలో తేలుతున్నట్లు ఉన్న ఫోటోలు డ్రీమీ అనుభూతిని ఇస్తున్నాయి.

ఇక మినిమల్ మేకప్‌తోఇంట్రీకేట్ లేస్ వర్క్ మరియు జ్యువెలరీకి ప్రాధాన్యత ఇస్తూ ఆమె చేసిన ఈ ఫ్యాషన్ వాక్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఫ్యాషన్ వీక్‌లోనే శోభితా బెస్ట్ లుక్ ఇదంటూ నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఒకవైపు ఫ్యాషన్ లుక్‌తో అలరిస్తూనే, మరోవైపు శోభిత పాత ఇంటర్వ్యూ క్లిప్ ఒకటి నెట్టింట మళ్లీ వైరల్ కావడంతో ట్రెండింగ్‌లోకి వచ్చారు.

ఇక గతంలో తాను లెఫ్ట్-లీనింగ్ లిబరల్ అని, భవిష్యత్తులో కమ్యూనిజం విజయం సాధిస్తుందని నమ్ముతానని చెప్పిన వ్యాఖ్యల క్లిప్ సోషల్ మీడియాలో ప్రత్యక్షమైంది. ఇక దీనిపై నెటిజన్ల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూ చర్చ నడుస్తోంది. బన్ని ఈవెంట్ అంటే..

రాహుల్ మిశ్రా కాన్సెప్ట్ డ్రెస్‌లో రాంప్ వాక్ చేసిన శోభితా, ఈ ఫ్యాషన్ షో ద్వారా తన ప్రతిభను, గ్లామర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లారు. ఇక టాలీవుడ్, బాలీవుడ్ అనే తేడా లేకుండా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శోభితా, ఫ్యాషన్ ప్రపంచంలోనూ మోస్ట్ వాచ్డ్ స్టైల్ ఐకాన్‌గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకున్నారు. శోభితా మేజిక్‌కి నెటిజన్లు క్లీన్ బౌల్డ్: అటు రాజకీయం, ఇటు ఫ్యాషన్ రెంటిలోనూ వార్తల్లో నిలుస్తున్న శోభితా ధూళిపాళ, తన నయా శారీ లుక్‌తో మాత్రం కుర్రకారు హృదయాలను కొల్లగొట్టారు.

సోషల్ మీడియాలో ఈ ఫోటోలు విపరీతంగా షేర్ అవుతూ లైకుల సునామీ సృష్టిస్తున్నాయి.

## చీరలో అనసూయ స్టన్నింగ్ లుక్.. సోషల్ మీడియా ట్రెండింగ్ లో కొత్త పిక్స్!



హైదరాబాద్ :ఈ ఈవెంట్ కోసం అనసూయ ఎంచుకున్న అవుట్‌ఫిట్ అందరినీ కట్టిపడేసింది. ఆమె మంచి ఎరుపు రంగు హ్యాండ్లూమ్ చీరను ధరించింది. బుల్లితెరపైనే కాదు, వెండితెరపై కూడా తనదైన ముద్ర వేసిన నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ మరో అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. హైదరాబాద్‌లో జరిగిన ప్రతిష్టాత్మక ౹జుణఇ ఈవెంట్‌లో ఆమె స్పీకర్‌గా పాల్గొని అదరగొట్టింది. ఈ ఈవెంట్ కోసం అనసూయ ఎర్రటి చీర లోని ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నాయి. సాంప్రదాయానికి కాస్త మోడ్రన్ టచ్ ఇస్తూ ఆమె చేసిన సరికొత్త ప్రయోగం నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. - ఓటీటీ రంగాన్ని ఏలుతున్న కామెడీ, రియాలిటీ షోలు టెడ్ టాక్ వేదికపై అనసూయ సరికొత్త మైలురాయి: లైఫ్‌లో ఎన్నో ఆటంకాలను ఎదుర్కొని నిలబడిన అనసూయ, హైదరాబాద్ వేదికపై తన జీవిత అనుభవాలు, కెరీర్ ప్రయాణం గురించి పవర్‌ఫుల్ స్పీచ్ ఇచ్చింది. తన కల నిజమైన సంతోషంలో అచీవ్‌మెంట్ అన్‌లాక్డ్” అంటూ ఇన్ స్టాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఆ ఐకానిక్ రెడ్ సర్కిల్‌పై నిలబడి మాట్లాడటం తన లైఫ్‌లో ఒక బ్యూటిఫుల్ రిమైండర్ అని, ఈ ఈవెంట్ తర్వాత మరికొన్ని భయాలను, అలాగే మరికొన్ని కిలోల బరువును కూడా తగ్గించుకున్నానని సరదాగా చెప్పుకొచ్చింది. రెడ్ కలర్ శారీలో అదరగొట్టిన యాంకర్: ఈ ఈవెంట్ కోసం అనసూయ ఎంచుకున్న అవుట్‌ఫిట్ అందరినీ కట్టిపడేసింది. ఆమె మంచి ఎరుపు రంగు హ్యాండ్లూమ్ చీరను ధరించింది. పల్లూ భాగంలో అడ్డంగా వచ్చిన డిజైన్ లైన్స్ ఈ చీరకు ఒక ప్రత్యేకమైన లుక్‌ను తీసుకొచ్చాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా అదే డీప్ రెడ్ కలర్ గల స్లీవ్‌లెస్ బ్లౌజ్‌ను మ్యాచ్ చేసింది. ఈ డ్రెస్సింగ్‌లో అనసూయ ఎంతో క్లాసిగా, రాయల్‌గా మెరిసిపోయింది. చీర కింద బూట్స్.. ఇండో వెస్ట్రన్ ఫ్యూజన్: ఈ ఫొటోషూట్‌లో అందరినీ సర్ప్రైజ్ చేసిన విషయం ఏంటంటే, అనసూయ చీర కింద హై-కట్ బ్లాక్ కలర్ బూట్స్ వేసుకుంది. సాంప్రదాయ చీర కట్టుకు, ఈ మోడ్రన్ బూట్స్ తోడవడంతో ఇదొక క్రేజీ ఇండో వెస్ట్రన్ ఫ్యూజన్ లుక్‌లా మారిపోయింది. ఇక ట్రెడిషనల్ లుక్‌లోనూ తన స్టైలిష్ అండ్ ట్రెండీ మార్క్ చూపించడంలో అనసూయ రూటే సెపరేట్ అని ఈ పిక్స్ చూస్తే అర్థమవుతోంది. కేర్ అంటే ఇదే: బన్ని ఈవెంట్ అంటే.. సిటీ కమీషనర్ ససేమిరా! కేవలం యాంకరింగ్‌కే పరిమితం కాకుండా వైవిధ్యమైన పాత్రలతో అనసూయ దూసుకుపోతోంది. ప్రస్తుతం ఆమె చేతిలో క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. పుష్ప తో సూపర్ సక్సెస్ అందుకున్న అనసూయ ఇటీవల వచ్చిన నాగబంధం మూవీతో హిట్ అందుకుంది. ఇక 'ఫ్లాష్‌బ్యాక్', 'తోడేలు' వంటి చిత్రాల్లో ఆమె కీలక పాత్రలు పోషిస్తోంది. వీటితో పాటు మలయాళంలో 'ఉల్ఫ్' అనే సినిమాతో అక్కడి ప్రేక్షకులను కూడా పలకరించి అలరించింది. స్టైల్ ఐకాన్‌గా ఉంటూనే, సమాజంలో తన గళాన్ని గట్టిగా వినిపించే అనసూయకు ఈ టాక్ ఒక అద్భుతమైన గౌరవమనే చెప్పాలి. టాలెంట్‌తో పాటు గ్లామర్‌ను బ్యాలెన్స్ చేస్తూ నిత్యం వార్తల్లో నిలిచే ఈ బ్యూటీ, రాబోయే సినిమాలతో ఎలాంటి సక్సెస్‌లు అందుకుంటుందో చూడాలి. ప్రస్తుతానికైతే ఈ ఎర్రటి చీర సొగసులతో నెట్టింట మంటలు పుట్టిస్తోంది అనసూయ.

## ఓటీటీ రంగాన్ని ఏలుతున్న కామెడీ, రియాలిటీ షోలు

డిజిటల్ వినోద ప్రపంచంలో ప్రేక్షకుల అభిరుచులు వేగంగా మారుతున్నాయి.



భారతదేశంలో ఇది ఇంకా వేగంగా ఉంది. డిజిటల్ వినోద ప్రపంచంలో ప్రేక్షకుల అభిరుచులు వేగంగా మారుతున్నాయి. భారతదేశంలో ఇది ఇంకా వేగంగా ఉంది. జూలై 27 నుండి ఆగస్టు 2 మధ్య కాలానికి సంబంధించిన ఓటీటీ వీక్షకుల డేటా ప్రకారం..డిజిటల్ ఆడియన్స్ అత్యధికంగా కామెడీ - రియాలిటీ ఆధారిత కార్యక్రమాల వైపే మొగ్గు చూపారు. సమయ్ రైనా రూపొందించిన డిజిటల్ కామెడీ షో -ఇండియాస్ గాట్ లేటెంట్ సీజన్ 2- అత్యంత ప్రజాదరణ పొంది దేశంలోనే అత్యధికంగా వీక్షించిన ఓటీటీ షోగా అగ్రస్థానంలో నిలిచింది. తాజా కథనాల ప్రకారం.. కనీసం 30 నిమిషాల పాటు వీక్షించిన ఆధారంగా -ఇండియాస్ గాట్ లేటెంట్ సీజన్ 2- ఏకంగా 86లక్షల వ్యూయర్ షిప్‌ను సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. రెండవ స్థానంలో బుల్లితెర పాపులర్ షో -తారక్ మెహతా కా ఊల్టా చష్మా- 49లక్షల వీక్షకులతో నిలవగా, విక్రమ్ మాస్సే- వేదిక పింటో- మహిమా మక్వానా నటించిన -ముసాఫిర్ కేఫ్- 48లక్షల వ్యూస్‌తో తదుపరి స్థానాన్ని దక్కించుకుంది. ఈ వారం రియాలిటీ షోల విభాగంలో ఊహించని పరిణామాలు చోటుచేసుకున్నాయి. బుల్లితెరపై పాపులర్ అయిన -ఖత్రోన్ కే ఖిలాడీ 15- (38 లక్షల వ్యూస్)ను వెనక్కి నెట్టి, -లాక్ అప్: సచ్ యా సజా- 42 లక్షల వ్యూయర్ షిప్‌తో అత్యధికంగా చూసిన రియాలిటీ కాంపిటీషన్ షోగా అవతరించింది. అలాగే -ఆదర్శ్ బాల్ విద్యాలయ- 40లక్షల వీక్షకులతో ఐదవ స్థానంలో నిలిచి తన సత్తా చాటుకుంది.

మరోవైపు టీవీ సీరియళ్లు, సరికొత్త డిజిటల్ సిరీస్‌లు కూడా ఆడియన్స్‌ను బాగానే ఆకట్టుకున్నాయి. రూపాలీ గంగూలీ నటిస్తున్న పాపులర్ డ్రామా -అనుపమ- 32లక్షల వ్యూస్‌తో ఏడో స్థానంలో నిలవగా.. ఊహించని రీతిలో దుక్రా కే మేరా ప్యార్ సీజన్ 2- 31లక్షల వ్యూయర్ షిప్ సాధించి ఈ వారంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అంతర్జాతీయ కంటెంట్ స్టాండప్ కామెడీ కార్యక్రమాలు కూడా భారతీయ ప్రేక్షకులలో తమ స్థానాన్ని నిలబెట్టుకున్నాయి.

గ్లోబల్ పాపులర్ ఫ్రాంచైజీ -హౌస్ ఆఫ్ ది డ్రాగన్ సీజన్ 3- 30లక్షల వ్యూస్ సాధించగా, -లాఫ్టర్ షెఫ్స్ సీజన్ 3- 29లక్షల వ్యూస్‌తో టాప్ 10 జాబితాను పూర్తి చేసింది. టీవీ సీరియళ్లు, అంతర్జాతీయ సిరీస్‌లతో పోలిస్తే డిజిటల్-ఫస్ట్ డిజైన్ చేసిన కామెడీ- రియాలిటీ షోలకే ప్రేక్షకులు ఎక్కువ ఓటు వేస్తున్నారని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## ఫ్యాషన్ ఐకాన్ ఫరియా అబ్దుల్లా కిల్లర్ లుక్

కేవలం ఐదేళ్లలో ఇండస్ట్రీలో ఎంతో తెలివిగా సెలక్టివ్ గా కెరీర్ బండిని నడిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది ఈ భామ. పూర్తి వివరాల్లోకి వెళితే..



చిట్టి ఫరియాగా తెలుగు వారి గుండెల్లో స్థిరపడిపోయింది ఫరియా అబ్దుల్లా. కేవలం ఐదేళ్లలో ఇండస్ట్రీలో ఎంతో తెలివిగా సెలక్టివ్ గా కెరీర్ బండిని నడిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది ఈ భామ. పూర్తి వివరాల్లోకి వెళితే.. టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గ్లామర్ అండ్ ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పుడూ తనదైన మార్కును చూపిస్తూనే ఉంటుంది. ఇటీవల -డాన్స్ ఐకాన్ సీజన్ 2- వేదికపై ఈ భామ ధరించిన కస్టమ్ మేడ్ డెనిమ్ చీర సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. సాంప్రదాయ చీరకట్టుకి భిన్నంగా... స్ట్రీట్‌వేర్ యాటిట్యూడ్‌తో డెనిమ్ మెటీరియల్.. బూట్స్ -బెల్ట్‌లతో ఐశ్వర్య డిజైన్ చేసిన ఈ ఫ్యూజన్ లుక్ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. శక్తి స్మరణ్ ఫోటోగ్రఫీ, అనుషా అలీ మేకప్‌లో ఫరియా సరికొత్త ఫ్యాషన్ ట్రెండ్‌ను క్రియేట్ చేసిందంటూ నెటిజన్లు కామెంట్ల రూపంలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చిట్టి కిల్లర్ లుక్ అదిరిపోయిందంటూ కితాబు దక్కింది. ఫరియా అబ్దుల్లా 2026లో కూడా వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. చిత్రంలో షాలిని అనే బలమైన పాత్రతో అలరించింది. వీటితో పాటు తమిళ-తెలుగు ద్విభాషా చిత్రంగా తెరకెక్కుతున్న -సిగ్మా-లోనూ ఫరియా కీలక పాత్ర పోషిస్తోంది. నటనలోనే కాకుండా డాన్స్, పాటల రచన, సింగింగ్‌లోనూ ప్రయోగాలు చేస్తూ తన బహుముఖ ప్రజ్ఞను నిరూపించుకుంటోంది. ప్రత్యేకించి ఫరియా నటిస్తున్న -సిగ్మా- సినిమా ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని విడుదలకి సిద్ధమవుతోంది. ఈ తమిళ-తెలుగు ద్విభాషా యాక్షన్ థ్రిల్లర్ లో ఫరియా అబ్దుల్లాతో పాటు సౌత్ ఇండస్ట్రీకి చెందిన ప్రముఖ నటీనటులు సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. ఒక సరికొత్త కాన్సెప్ట్, సమాజంలో వైవిధ్యమైన నేపథ్యం ఉన్న పాత్రల చుట్టూ తిరిగే కథాంశంతో ఈ చిత్రం రూపుదిద్దుకుందని తెలుస్తోంది. ఈ చిత్రం ద్వారా తమిళంలో కూడా ఫరియా బలమైన పునాది వేసుకోవాలని భావిస్తోంది. ఈ ఐదేళ్లలో సాధించింది ఏమిటి 2021లో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ -జాతి రత్నాలు- సినిమాలో -చిట్టి- (అడ్వకేట్ షామిలి) పాత్రతో కెరీర్ ప్రారంభించిన ఫరియా.. ఈ ఐదేళ్ల కాలంలో సుమారు ఏడెనిమిది సినిమాలలో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, బంగార్రాజు, లైక్ షేర్ & సబ్‌స్క్రైబ్, రావణాసుర, ఆ ఒక్కటీ అడక్కు, కల్కి 2898 మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి.. ఇలా వరుస అవకాశాలు దక్కించుకుంది. నటిగా మాత్రమే కాకుండా కొరియోగ్రాఫర్‌గా, లిరిసిస్ట్‌గా, సింగర్‌గా కూడా తన ప్రతిభను చాటుకుంది. తొలి చిత్రంతోనే విశేష గుర్తింపు తెచ్చుకుని... ఐదేళ్లలో ఇన్ని విభిన్నమైన ప్రాజెక్ట్‌లలో భాగమవ్వడం ఒక నటిగా గొప్ప విషయమేనని చెప్పవచ్చు. - దర్శకరత్న నుంచి సుజీత్ వరకు ఒకే ఒక్కడు! అయితే ఫరియాలో ఉన్న అపారమైన ప్రతిభ, స్క్రీన్ ప్రెజెన్స్, కమాండింగ్ పర్సనాలిటీకి తగినట్లుగా పరిశ్రమలో తనకు మరింత పెద్ద అవకాశాలు, సోలో హిట్ చిత్రాలు రావాల్సి ఉందనేది విశ్లేషకులు- అభిమానుల అభిప్రాయం. కేవలం కామియోలు, సెకండ్ లీడ్ లేదా సపోర్టింగ్ పాత్రలకే పరిమితం చేయకుండా... తనలోని పూర్తి స్థాయి నటిని బయటకు తీసే విధంగా ప్రధాన పాత్రలతో కూడిన లీడ్ ఆఫర్లు ఇస్తే ఫరియా స్టార్ గా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకునే అవకాశం ఉంది.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -“APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,“D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .